ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 04-01- 2024 సంపుటి: 14 , సంచిక: 273, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## తెలంగాణలో అమర్ రాజా

# భారీ పెట్టుబడులు

### ఈవీ, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు

### సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ చైర్మన్ గల్లా జయదేవ్ చర్చలు



**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు.అమర రాజా ఎనర్జీ & మొబిలి టీ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్ మరియు మొబిలిటీ ఎంటర్ప్రైజ్‌లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్‌రంగంలో ఉపయోగించేబ్యాటరీల తయారీ దారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్, లిథియం-అయాన్ బ్యాటరీ తయరీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది.

తరువాయి 2వ పేజీలో...



## ఆర్టీసీకి ప్రతి నెల

# మహాలక్ష్మి నిధులు


- మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇప్పటి వరకు రూ. 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు
- టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తాం

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ స్కీం కింద ఇప్పటివరకు రూ. 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించడం గొప్ప విషయమని.. ఈ స్కీమ్ ను ఇలానే ప్రశాంత వాతావరణంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. నిర్వహణ వ్యయం మేరకు కావాల్సిన నిధులను సంస్థకు

తరువాయి 2వ పేజీలో...

# 'ఎమ్మెల్సీ'పై హైకోర్టుకు దాసోజు, కుర్రా

- గవర్నర్ చర్య రాజ్యాంగ విరుద్ధం
- హైకోర్టులో పిటిషన్ దాఖలు
- రేపు సీజే నేతృత్వంలో విచారణ




**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** శాసనమండలి సభ్యులుగా నియమించాలని మంత్రి మండలి చేసిన సిఫార్సులను గవర్నర్ తిరసరించడానికి వీల్లేదని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు ఈ నెల 5న విచారణ చేయనున్నది. ఎమ్మెల్సీలుగా డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణను నామినేట్ చేయాలని కోరుతూ కేసీఆర్ సర్కా రు గత జూలైలో చేసిన ప్రతిపాదనలను గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. ఈ చర్యను సవాల్ చేస్తూ వీరిద్దరు పిటిషన్ దాఖలు చేశారు. గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని, రాజ్యాంగం ప్రకారం మంత్రివర్గం చేసిన సిఫార్సులను గవర్నర్ ఆమోదించి తీరాలని తెలిపారు. ప్రభుత్వ సిఫార్సులను గవర్నర్ తిరస్కరించటం ఏకపక్షమని, చట్టవిరుద్ధమని ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. ఆర్టికల్ 171 (5) ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం లేదని పేర్కొన్నారు. అయితే, గవర్నర్ నిర్ణయంపై న్యాయ సమీక్ష చేయటం వీలుకాదంటూ పిటిషన్‌పై హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈ రెండు అంశాలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరధే నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టనున్నది.

# కాటేస్తున్న కుక్కలు

### మెట్ పల్లిలో 15 రోజుల్లో వంద కుక్క కాటు కేసులు

- ఇంటి బయటకు రావాలంటేనే భయపడుతున్న చిన్న పిల్లలు, మహిళలు
- రోజు రోజుకు కుక్క కాటు కేసులు పెరుగుతున్నా పట్టించుకోని బల్దియా అధికారులు



మెట్ పల్లి, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) :: హౌకుక్కలు బాబోయ్ కుక్కలు.. పగలు రాత్రి అనే తేడా లేకుండా కాలనీ, వార్డుల్లో, మెయిన్ రోడ్లలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల దాడితో పిల్లలు, పెద్దలు బెదిరిపోతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల రోజుల వ్యవధిలో మెట్ పల్లి పట్టణంలో వందకు పైగా కుక్క కాటు కేసులు నమోదు అయ్యయంటే పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోంది. మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెల్లుల్ల రోడ్డు, కళనగర్, సుల్తాన్ పుర, ముస్లింపుర, బర్కత్ పుర, చైతన్య నగర్, టీచర్స్ కాలనీ, ఇందిరప్రియదర్శిని కాలనీ, అరపేట, గాజులపేట ఏరియాల్లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా పదుల సంఖ్యలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. ఏ వీధి చూసిన కుక్కల గుంపులే కనిపిస్తున్నాయి. మెట్ పల్లి బల్దియా పరిధిలో 26 వార్డుల పరిధిలో సుమారు వంద మందికి పైగా చిన్నారులు, మహిళలు, వృద్ధులకు కుక్కలు కాటివేయడంతో మెట్ పల్లి సర్కారీ హాస్పిటల్, ప్రైవేటు హాస్పిటల్స్ లో ట్రీట్మెంట్ పొందారు. కుక్కల దాడితో తీవ్ర గాయాలతో పలువురు అపస్మారక స్థితిలోకి వెళ్ళి హైదరాబాద్ దవాఖానలో ట్రీట్మెంట్ తీసుకుంటున్న సంఘటనలు ఉన్నాయి. ఉదయం వాకింగ్ వెళ్ళేవారు, స్కూల్ కు వెళ్ళే చిన్నారులపై, బైకులపై వెళ్లే వారి వెంట పడి తరుముతున్నాయి. దీంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తోందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ఇంకా.. కుల వివక్ష ఉండటం

# బాధాకరం

### - రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క



**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా సావిత్రి బాయి పూలే జయంతిని ప్రకటించేలా మంత్రివర్గంలో చర్చించి, అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క. జనవరి 3వ తేదీ బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 193వ రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. మహిళలు చదుకునేందుకు సావిత్రి బాయి పూలే తొలి అడుగు వేశారని.. తన లాంటి ఎంతో మందికి సావిత్రి బాయి పూలే ఆదర్శమని అన్నారు. కుల వివక్ష, అణిచివేత నుండి వచ్చిన వెలుగు రేఖ సావిత్రి బాయి పూలే అని.. ఆమె ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. సమాజాన్ని సంస్కరించేందుకు చదువు, విజ్ఞానం కావాలని సావిత్రి బాయి పూలేను జ్యోతిరావు పూలే ప్రోత్సహించారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని.. నేటి సమాజంలో భర్తలు, వారి భార్యలను ప్రోత్సహించాలన్నారు. నేటి సమాజంలో ఇంకా కుల వివక్ష ఉండటం బాధాకరమన్నారు. వాటిని నిర్మూలించాలంటే ఆ మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని చెప్పారు. తాను నిత్యా విద్యార్థినని.. విప్లవ ఉద్యమం నుండి బయటకు వచ్చాక.. చదువు, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో ఉన్నత చదువులు చదివానన్నారు. రాజకీయం అంటే తన దృష్టిలో సేవ మాత్రమేనని... అందులో ఉన్న తృప్తి ... అజమాయిషీ చేయడంలో ఉండదని ఆమె అన్నారు. ప్రతి ఇంట్లో ఆడవాళ్లు విద్యావంతులు కావాలని.. అప్పుడే సమాజం బాగుంటుందని మంత్రి సీతక్క చెప్పారు.



## నాలుగు నెలలకోసారి ప్రజాపాలన సదస్సులు

### - సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్: ప్రజాపాలన సదస్సులు ముగియగానే దరఖాస్తుల్లోని డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టి.. ఈనెల 17 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ప్రజాపాలన కార్యక్రమంపై కలెక్టర్లతో సీఎస్ శాంతి కుమారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 6 నుంచి 17 లోపు అన్ని దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు. మండల కేంద్రాల్లోనూ దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీపై రాష్ట్ర స్థాయి సిబ్బందికి ఈనెల 4న, జిల్లా స్థాయి సిబ్బందికి ఈనెల 5న శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆధార్, తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా లబ్ధిదారుల డేటా నమోదు చేయాలని ఆదేశించారు. ఇకపై నాలుగు నెలలకోసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున.. ఇప్పుడు దరఖాస్తు చేయని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.




## కాంగ్రెస్ హామీల అమలుకు ఇంకా


# 70 రోజులే...

- తెలంగాణ ప్రయోజనాలకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష
- మతపిచ్చి తప్ప తెలంగాణకు బీజేపీ ఏమిచ్చింది?
- ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- ఆ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన మొత్తం హామీలు 420
- లోక్‌సభవారీగా సమావేశాలు.. అసెంబ్లీ భేటీలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు
- ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పార్టీ సమావేశం

**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ బలం, దళం, గళం బీఆర్ఎస్ పార్టీయేనని, ఢిల్లీలో తెలంగాణ మాట వినిపించింది, వినిపించేది భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీలేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది, తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామ రక్ష లాంటిది బీఆర్ఎస్ పార్టీ అని నొక్కిచెప్పారు. తెలంగాణహకులు,నిధులు,నీళ్లు, ఇతర సమస్యలపైన బలంగా పోరాడగలిగేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



రుద్రంగి, జనవరి 03, (ప్రజాకలం ప్రతినిధి) సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే మన దేశంలో మ్నెట్టమ్నెదటి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని అన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి అమోఘం అని అన్నారు. తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె య్నొక్క ఉద్యమ స్ఫూర్తి పోరాట పటిమ ఎప్పటికి మనందరికి ఆదర్శమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి గంగయ్య, వాణి, రాజిరెడ్డి, రాజు, సుమన్, సునీత, కృష్ణ, అరవింద్, నీరజ, నవత, నీహారిక, సాయిప్రసాద్, సతీష్ కుమార్, తిరుపతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ మాదిగ కుల సంఘం అధ్యక్షుడిగా బర్ల దివాకర్ ఎన్నిక...

మెట్ పల్లి, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) :ఇంద్రనగర్ మాదిగ కుల సంఘం అధ్యక్షుడిగా బర్ల దివాకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బర్ల అంజయ్య ,కోశాధికారిగా ఇరికిరియాల చంద్ర నిలయం, కార్యదర్శిగా కొలిచేరివెల అశోక్ నియమితులయ్యారు 250 మంది సంఘ సభ్యుల సమీక్షంలో సంఘ సభ్యులు ఆధ్వర్యంలో జరిగాయని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపికైన బాధ్యులను సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





## ఇంద్రజాలికుడు రత్నాకర్ కు నివాళి



రాయికల్, జనవరి 03(ప్రజాకలం ప్రతినిధి) గత 25 ఏళ్ల కాలంలో రాయికల్ మండలంలో సాంస్కృతిక పునర్జీవనం పోసిన బోల్లపల్లి రత్నాకర్ గౌడ్ (ఇంద్ర జాలికుడి) అకాల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రాయికల్ జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు ఇట్టి సందర్భంగా అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ మండలంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కళాకారులను వెలికి తీసిన ఘనత రత్నాకర్ ది అని,ఇంద్రజాల ప్రదర్శనల ద్వార దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కడకుంట్లజగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,సభ్యులు వాసం లింబాద్రి, సింగని శ్యాంసుందర్,కళ్లెం శ్రీనివాస్,జితేందర్,చెలిమెల మల్లేశం, గంట్యాల ప్రవీణ్,మామిడి పెల్లి లక్ష్మణ్,యచమనేని కిరణ్ రావు, రమపతి రావు,గంగాధర్,వెంకటాద్రి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే



మెట్ పల్లి, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) :జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మీన్ బాషా ను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా కలిసినట్టు ఎమ్మెల్యే తెలిపారు

## అర్హులందరికి ప్రభుత్వ పథకాలు - వేముల సుభాష్

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి : బుగ్గారం మండలం యశ్వంత్ రావు పెట్ గ్రామం లో బుధవారం రోజున ప్రజ పాలన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళుతామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం. ప్రచారంలో చెప్పినట్టు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలని మాట తప్పకుండా 100రోజులలో నే అమలు చేస్తామని చెప్పుము దానినే నేడు ప్రతీ అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందాలని ప్రజల వద్దకు పాలన అనే విధంగా నేడు ప్రజ పాలన కార్యక్రమాన్ని గ్రామ సభలు పెట్టి అందరికి అందే విధంగా చూస్తామని అన్నారు.అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమళ్ళ కాంతయ్య భార్య రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో సర్పంచ్ కొల రాజు ,తహసీల్దార్, గ్రామశాఖ అధ్యక్షులు గుగ్గిళ్ల చెంద్రయ్య,వెంకట్, సమిత్,రత్నయ్య ,బక్కన్న ,మల్లారెడ్డి ,రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలు ప్రతి ఇంటికి చేరుతాయి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి, జనవరి 03, (ప్రజాకలం ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రతి ఇంటికి చేరుతాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసి లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షల వరకు పెంచామని మిగిత హామీలు త్వరలోనే నెరవేరుతాయని అన్నారు. ఇతరాత్ర ఏమైన సమస్యలపై ధరఖాస్తులు సమర్పిస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తనన్నారు. మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. ఎంపిపి గంగం స్వరూపరాణి మాట్లాడుతూ.. బ్యాంకు అకౌంటు వివరాలు ఎందుకు అడగం లేదంటు ప్రజలు అయోమయోనికి గురవుతున్నారని అన్నారు. అకౌంటు లేకుండా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు డబ్బులు ఎలా చెల్లిస్తారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఎంపిటీసి మంచే లావణ్య, తాహసీల్ధార్ శ్రీలత, ఎంపిడీవో శంకర్ నాయక్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు పద్యకవి వెంకట్ ఎంపిక



మెట్ పల్లి, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) :: మెట్ పల్లి మండలం పెద్దాపూర్ క్యాంపు తెలంగాణరాష్ర గురుకుల బాలుర విద్యాలయము జూనియర్ కళాశాల సంస్కృతోపన్యాసకులు,ప్రముఖ పద్యకవి, కవియాత్ర వ్యాఖ్యాత, మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, సంస్కృతభాషా ప్రచార సమితి, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాదు వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకట 2 వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు–2024 కు ఎంపికైయ్యారు.
ఆంధ్ర సారస్వత పరిషత్,చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరము ,గైట్ కళాశాల ప్రాంగణం,జనవరి 5,6,7 తేదీలలో జరిగే 2 వ అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వెంకట్ తెలుగభాషా వైభవం శోభాయాత్రలో పాల్గొననున్నారు.
మహాకవిసమ్మేళనములో పాల్గొని, భారతీయ సంస్కృతి వైభవం పై పద్యాలను ఆలపించనున్నారు. పద్య,గద్య,కవితా సదస్సులలో,అవధాని, భక్తి,వాగ్గేయ,కవితా, బాల, పత్రికా,గేయ, కథా, ఆకాశవాణి,ఆధునిక, చలనచిత్ర,హాస్య సాహిత్య వైజ్ఞానిక సదస్సులలో పాల్గొననున్నారు.ప్రత్యేకంగా కథా సదస్సులో సామాజిక మానవీయ విలువలను గూర్చి కథారూపములో చెప్పనున్నారు.ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్ అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్, పూర్వ భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు,కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర పర్యావరణ శాఖామంత్రి అశ్విని కుమార్ చౌబె,ఛత్తీస్గఢ్ గవర్నర్ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు, నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్, త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఆకుల వెంకట శేషసాయి,పూర్వ ప్రభుత్వ విప్ కె వి వి ఎస్ ఎన్ రాజు, విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు, పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, పూర్వ ఉప శాసన సభాధిపతి మండలి బుద్ధప్రసాద్,పూర్వ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందరేశ్వరి, తెలంగాణ ఐటి శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తదితరులు ఈ సభల్లో పాల్గొననున్నారు. కాగా వెంకట్ వివిధ సాహిత్య సంస్థలచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 704 పురస్కారములను అందుకున్నారు.6 వేలకుపైగా పలు సాహిత్య ఆధ్యాత్మిక,కళా, సాంస్కృతిక సామాజిక, సేవా కార్యక్రమాలను,సభలను నిర్వహించారు.18 లక్షలకు పైగా యువతకు సంస్కృతభారతీ,శ్రీమద్భగవద్గీత పరీక్షలకై ఉచిత శిక్షణను ఇచ్చారు. ప్రధానంగా జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా సి నారాయణరెడ్డి చేతులమీదుగా రెండు రాష్ట్ర సంస్కృతాంధ్ర సాహిత్య పురస్కారములను,గిడుగు,కాళోజీ,డా.జయశంకర్ సర్, విశిష్ట జాతీయ సాహిత్య, సామాజిక, విద్యా పురస్కారములను గతములో వెంకట్ అందుకున్నారు.

## ప్రమోషన్లకు టెట్ నుండి మినహాయించాలి




మెట్ పల్లి, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) :: ఉపాధ్యాయ ఐక్యవేదిక ప్రమోషన్లకు టెట్ మినహాయించాలని ఉపాధ్యాయ ఐక్యవేదిక నాయకులు బుధవారం ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాల నుండి ఏ జి టి టీచర్ గా పనిచేస్తున్నామని, గత ప్రభుత్వం 2010లో జీవో 11ద్వారా డి ఎస్ సి రాయాలంటే టెట్ ను తప్పనిసరి చేస్తూ పై జీఓ విడుదల చేసిందని ఉపాధ్యాయ ఐక్యవేదిక నాయకులు తెలిపారు.ఆ జీవో లో 2010 కి పూర్వం ఉద్యోగం సాధించినవారికి టెట్ నుండి మినహాయింపును ఇచ్చిందని తెలిపారు. రెండు సార్లు ఏస్ జి టి లకు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎమ్ లుగా, ఎస్ ఏ లుగా ప్రమోషన్ లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.గత సంవత్సరంలో నిర్వహించిన ప్రమోషన్ లలో మళ్ళీ ఆ జీఓ ను సాకుగా చూపుతూ, ప్రమోషన్ లకు కూడా టెట్ తప్పనిసరి అని 2010 తర్వాత టెట్ రాసి ఉద్యోగం పొందిన వారు కోర్టుకు కెళ్ళి ప్రమోషన్ లను నిలిపి వేయించారని అన్నారు. దానికి గవర్నమెంట్ కూడా ఏప్రిల్ లో టెట్ నిర్వహించిన తర్వాత ప్రమోషన్ ల ప్రక్రియ స్టార్ట్ చేద్దామని ఆలోచిస్తున్నట్టుగా ప్రకటన రావడం జరిగినదని తెలిపారు. దానిని నిరసిస్తూ 2010 కి పూర్వం ఉద్యోగంలో చేరిన 96000 మంది ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ, టెట్ నుండి మినహాయించాలని ఉపాధ్యాయ ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం మెట్పల్లి ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు.

## నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పథకాలు అమలు

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రజా పాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- గ్రామంలో పోటీ పరీక్షలలో పాల్గొనే యువకుల సహాయార్థం రీడింగ్ రూమ్ ఏర్పాటు
- మంథని మండలం ఎక్లాస్ పూర్ లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



మంథని,జనవరి 03:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రభుత్వ గ్యారంటీలతో పాటు,ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని,ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని,జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు.ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ ప్రత్యేక కౌంటర్ ద్వారా సదరు దరఖాస్తులను స్వీకరించి వివరాలు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు.ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని,దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు.ఎక్లాస్ పూర్ గ్రామంలో డిగ్రీ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు ఉపయోగపడే విధంగా రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడానికి ఒక గదిని ఎంపిక చేయాలని,అవసరమైన పుస్తకాలు,ఇతర సామాగ్రి అందించడం జరుగుతుందని కలెక్టర్ గ్రామ సర్పంచ్ కు సూచించారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఇంటి వద్ద కొంత సమయం చదువుకోవాలని,జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీపీ కొండా శంకర్,సర్పంచ్ సదానందం,ప్రజా ప్రతినిధులు,ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్,సంబంధిత అధికారులు,అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ,సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

మెట్ పల్లి, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్ సెక్రటేరియట్ లోని మినిస్టర్ ఛాంబర్ లో బుధవారంనాడు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎంగా మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అభివృద్ధికి , ప్రజా సంక్షేమానికి కృషి చేస్తారనే ఆశాభావాన్ని శేర్ నర్సారెడ్డి వ్యక్తం చేశారు .



## పల్లె దవాఖానా లో సేవలను వినియోగించుకోవాలి



రాయికల్, జనవరి 03(ప్రజాకలం ప్రతినిధి) పల్లె దవాఖనలో సేవలు వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి శ్రీధర్ అన్నారు. మండలంలోని కట్కాపూర్ పల్లె దవకాన ను కేంద్ర నాణ్యత ప్రమాణాల బృందం . డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి డాక్టర్ ప్రేమాన్ను బుధవారం రోజు సందర్శించారు. పల్లె దవఖానాలో అందించే ఆరోగ్య సేవలను పరిశీలించారు.కిషోర బాలికలకు అందించే సేవలు,కుటుంబ నియంత్రణ,పుట్టిన పిల్లలకి అందించే సేవలు,అంటువ్యాధుల నియంత్రణ, సాధారణ వ్యాధుల నియంత్రణ, గురించి వివరాలు అడిగి నివేదిక సమర్పించనున్నారు.ఈ కార్యక్రమంలో ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్,సర్పంచ్ రాజమౌళి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్,అంజిత్ రెడ్డి,డిపిఓ స్వామి,నేషనల్ క్వాలిటీ మేనేజర్ నాగరాజు,హెచ్ ఈ ఓ శ్రీనివాస్,సూపర్వైజర్ శ్రీధర్,సిహెచ్ఓ ప్రమీల,ఎమ్ ఎల్ హెచ్ పి శ్రీధర్,రాహుల్, ఝాన్సీ,ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, లలిత,విజయలక్ష్మి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





రాయికల్, జనవరి 03(ప్రజాకలం ప్రతినిధి) బుధవారం రోజు ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాట్లవాయి మండలం రాయికల్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం అయినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ మాట్లాడుతూ.. ఆనాడు సమాజంలోని కట్టుబాట్లు, ఆచార వ్యవహారాల వలన స్త్రీలు విద్యకు దూరంగా ఉండడం, కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతులపై పోరాటం చేసిన ధీరవనిత, గొప్ప సంఘసంస్కర్త, కవి, రచయిత్రి,అన్నింటికి మించి స్త్రీల విద్య కొరకు మొట్టమొదట పాఠశాలను నెలకొల్పి వారికి విద్యను అందించిన తొలి భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారని,వారిని స్మరించుకోవడం మన సమాజం యొక్క కనీస బాధ్యత అన్నారు. సమాజంలోని అన్ని అనర్థాలకు మూలం– విద్య లేకపోవడమేనని, అందరూ చదువుకోవడం ద్వారా సమాజం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాసరెడ్డి,పి.రవీందర్, ఏ.లావణ్య, సిహెచ్.సాగరిక,ఇ.శ్రీధర్, డి.చంద్రకళ,సిహెచ్. రవికుమార్, బి.పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య



కాల్వ శ్రీరాంపూర్,జనవరి 03:(ప్రజా కలం ప్రతినిధి)అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య కు పాల్పడ్డ సంఘటన మండలంలోని పెగడపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి గ్రామానికి చెందిన కన్నూరి రామకృష్ణ (22) గత కొంతకాలంగా కిడ్నీలో రాళ్లు రావడంతో చికిత్స పొందుతూ మందులు వాడుతున్నాడు.మందులు వాడిన ఫలితం లేకపోవడంతో కిడ్నీలో తీవ్రంగా నొప్పి రావడంతో కుటుంబ సభ్యులతో పదేపదే చనిపోతానని చెప్పుకుంటూ బాధపడేవాడు.ఈనెల 2న మంగళవారం రామకృష్ణ కు కిడ్నీలో తీవ్రంగా నొప్పి రావడంతో అది భరించలేక మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారక మందు తగాడు.అది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించగా మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని తండ్రి కన్నూరి విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి కి ధూప దీప నైవేద్య సంఘం అర్చకుల ఆశీర్వచనం

పెద్దపల్లి,జనవరి 03:(ప్రజా కలం ప్రతినిధి)తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం నాయకులు బుధవారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు శాలువాలతో ఘనంగా సత్కరించి వేదమంత్రాలతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది.అనంతరం అర్చకుల సమస్యలపై వినతి పత్రం సమర్పించి సమస్యలు పరిష్కరించాలని విన్నవించుకున్నారు.స్పందించిన ఉప ముఖ్యమంత్రి అర్చకుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఉప ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ధూప దీప నైవేద్యల అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్న మోహన్ శర్మ,గౌరవ అధ్యక్షుడు ఎటూరి ఆంజనేయ చారి,అర్చకులు తదితరులున్నారు.




ప్రజాకలం
గురువారం, జనవరి 04, 2024

# ఏ సిగ్నల్స్ పంపుతున్నాయి?

బీజేపీ అంటే ఉత్తరాది పార్టీ అనే ముద్ర పడిపోయింది. మొన్నటి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే తేలింది. అందుకే, దక్షిణాది నుంచి పోటీ చేయాలనే ప్రతిపాదనకు ఆర్ఎస్ఎస్ కూడా అంగీకరించినట్టు చెబుతున్నారు. అందుకు తమిళనాడునే ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్ కొత్త భవనంలో ప్రధాని మోదీ ఓ రాజదండాన్ని పట్టుకొచ్చి పెట్టారు. అది చోళరాజ వంశీయుల చరిత్రకు అద్దం పట్టే రాజదండం. వారణాసిలో తమిళ-కాశీ సంఘం ఉత్సవాలు జరిగాయి. మామూలుగా కాదు.. నెల రోజులపాటు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని. వారణాసి.. ప్రస్తుతం ప్రధాని మోదీ నియోజకవర్గం. మొన్నామధ్య తమిళనాడులో పర్యటించిన హోంమంత్రి అమిత్ షా.. ఓ కీలక వ్యాఖ్య చేశారు. ఏదో ఒక రోజు భారత ప్రధానిగా తమిళుడిని చూడాలని ఉందని కామెంట్ చేశారు. ఇవన్నీ ఏం చెబుతున్నాయి? ఏ సిగ్నల్స్ పంపుతున్నాయి? వీటన్నింటిని డీకోడ్ చేస్తే తేలేది ఒక్కటే. ఈసారి దక్షిణాది నుంచి ప్రధాని మోదీ పోటీ చేయాలనుకుంటున్నారని. దక్షిణాదిపై, అందులోనూ తమిళనాడుపై ప్రధాని మోదీ ఫోకస్ ఇప్పటిది కాదు.. కొన్నాళ్ల నుంచే ఉందని ఈ చర్యలన్నీ చెబుతున్నాయి. అంటే, చాలా ప్లాన్డ్‌గా తమిళనాడుకు సంబంధించిన వ్యవహారాలు చేస్తూ వస్తోంది బీజేపీ. ఈమధ్య తమిళనాడుకు ఎక్కువగా వస్తున్న ప్రధాని.. వీలైనప్పుడల్లా తమిళంలో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. పైగా తమిళ ప్రధాని అనే అమిత్‌షా మాటలకు మరో అర్థాన్ని వెతుకుతున్నారు. మోదీ ఈసారి తమిళనాడు నుంచి పోటీ చేయబోతున్నారని, అక్కడ ఎంపీగా గెలిస్తే తమిళనాడు ఎంపీనే పీఎం అయినట్టు, తమిళుడే ప్రధాని అయ్యారనే ఫీలింగ్ ఉంటుందని చెబుతున్నారు. ఈ యాంగిల్ అసలు ఎవరూ ఊహించనిది కూడాసరే.. తమిళనాడు నుంచే పోటీ చేయాలనుకుంటే ఏ నియోజకవర్గం ఎంచుకుంటారు? రామేశ్వర క్షేత్రం ఉన్న రామనాథపురం నుంచి లోక్‌సభకు పోటీచేయొచ్చనేది బీజేపీలో జరుగుతున్న ప్రచారం. ఇప్పటికే, కాశీ ఎంపీగా ఉన్నారు. కాశీ-రామేశ్వరం మధ్య ఎలాంటి బాండింగ్ ఉంటుందో అందరికీ తెలుసు. అందుకే, ఈ నియోజకవర్గం ఎంచుకోబోతున్నారని చెబుతున్నారు. పైగా రామేశ్వరం నుంచి పోటీ చేస్తే బీజేపీకి మంచి జోష్ వస్తుంది. కాశీ-రామేశ్వరం, రాముడి సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. పైగా దక్షిణాదిన ఈ ప్రభావం చాలా ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు. అయితే, రామనాథపురంలో ముస్లింలు ఎక్కువగా ఉంటారు. బీజేపీ అంతర్గతంగా చేసిన ఓ సర్వేలో.. రామనాథపురంలో బీజేపీకి ఆశించిన స్థాయిలో బలం లేదని తేలింది. మరీ ముఖ్యంగా బూత్ లెవెల్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీకి లీడర్‌షిప్ లేకపోవడం అతిపెద్ద సమస్యగా చెబుతున్నారు. పైగా రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి చెందిన నేత ఎంపీగా ఉన్నారు. ఈ పార్టీకి డీఎంకే సపోర్ట్ చేస్తోంది. సో, రామనాథపురం అంత ఈజీ కాదన్న ప్రచారం జరుగుతోంది.రామేశ్వరం కాకపోయినా.. తమిళనాడులోనే మోదీకి మరో రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి కన్యాకుమారి, మరొకటి కోయంబత్తూర్. ఆల్రెడీ.. కన్యాకుమారి ఎంపీ పొన్ రాధాకృష్ణన్, కోయంబత్తూర్ ఎంపీ సీపీ రాధాకృష్ణన్ బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలే. 2019 ఎన్నికల్లో ఈ రెండు స్థానాలను గెలిచింది బీజేపీ. దీంతో ఈ రెండిట్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తే.. కచ్చితంగా గెలుస్తారనే రిపోర్ట్స్ అందాయి. దక్షిణాది అంటే తమిళనాడు ఒక్కటే కాదు.. మొత్తం ఐదు రాష్ట్రాలు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, కేరళ కూడా ఉన్నాయి. తెలంగాణలో మోదీ పోటీ చేస్తే.. గెలవగలిగే స్థానాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ లాంటి స్థానాలున్నాయి. అయితే, ఈ లిస్టులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియోజకవర్గం సికింద్రాబాద్ కూడా వినిపిస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే విశాఖపట్నం కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేస్తే మోదీ గెలుపు ఖాయమే. కాకపోతే, పోటీ చేసేందుకు మరిన్ని ఆప్షన్స్ వెతుకుతున్నారు. కర్నాటకలో బీజేపీకి బలం ఉంది. ఈమధ్య జేడీఎస్‌తోనూ పొత్తు పెట్టుకుంది. కాకపోతే, గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత కర్నాటక నుంచి పోటీ చేయాలన్న ప్లాన్ మారిందని చెబుతున్నారు. ఇక మిగిలింది కేరళ మాత్రమే. బీజేపీ చేసిన సర్వేల్లో కేరళలో పోటీ అంత ఈజీ కాదని తేలింది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటకలో గెలుపు సాధ్యమైనంత తేలిగ్గా కేరళలో ఉండదని చెబుతున్నారు. అందుకే, కేరళను ఇప్పుడప్పుడే టచ్ చేయకపోవచ్చంటున్నారు.ప్రధాని మోదీ దక్షిణాది నుంచి పోటీ ఎందుకు? సింపుల్.. వచ్చే ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లు సాధించాలనుకుంటోంది బీజేపీ. ఇది సాధ్యం కావాలంటే దక్షిణాదిన ఎక్కువ సీట్లు గెలవాల్సిందే. పైగా సౌత్‌లో బీజేపీ చాలా బలహీనంగా కనిపిస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలదే బలం. కర్నాటకలో కాంగ్రెస్, కేరళలో లెఫ్ట్ బలంగా ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బలం ఎక్కువే. అంటే.. ఐదు రాష్ట్రాల్లో ఏ ఒక్క స్టేట్‌లోనూ పట్టు చిక్కడం లేదు బీజేపీకి. అందుకే, ఈసారి దక్షిణాది నుంచే కనీసం వంద సీట్లు గెలవాలనే ప్లాన్‌లో ఉంది. ఒకవేళ, ఉత్తరాదిన సీట్లు తగ్గినా.. వాటిని సౌత్ స్టేట్స్ నుంచి కవర్ చేసుకోవచ్చనేది మరో ప్లాన్. 2019 ఎన్నికల్లో బీజేపీ గెలిచిన 303 సీట్లలో.. దక్షిణాది నుంచి ఉన్నవి కేవలం 29 సీట్లు మాత్రమే.కర్నాటక తప్ప ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి ఆశించిన ఫలితాలు రాలేదు. పైగా బీజేపీకి మిత్రులు దూరం అవుతున్నారు. ఎన్డీయే కూటమి నుంచి అన్నాడీఎంకే వెళ్లిపోయింది. అందుకే, తెలంగాణ, కేరళ, లేదా తమిళనాడులో పోటీకి ప్రయత్నిస్తున్నారు ప్రధాని మోదీ. బీజేపీ టెంపుల్ పాలిటిక్స్ కూడా ఇందులో భాగమేనంటున్నారు. అయోధ్య రామాలయంతో ఓ ఇమేజ్ బిల్డప్ చేయాలనుకుంటున్నారు. పైగా రామేశ్వరానికి రాముడికి ఉన్న బంధం యుగాల నాటిది. దాన్నే ఓట్లుగా మలుచుకోవాలనుకుంటోంది బీజేపీ. అటు కేరళలో శబరిమల భక్తులకు సౌకర్యాలు కల్పించకపోవడాన్ని కూడా బీజేపీనే హైలెట్ చేస్తోందిసౌత్‌లో నేరుగా ప్రధాని మోదీ పోటీ చేస్తే.. ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఏమాత్రం ఓటింగ్ శాతం లేని తమిళనాడు లాంటి రాష్ట్రాల నుంచి పోటీ చేస్తే.. మొత్తం దక్షిణాదిలోనే బీజేపీకి ఊపు తీసుకురావచ్చన్నది ప్లాన్. మరి ఈ ప్రణాళిక ఎంత వరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ


## -నేడు ఆయన జయంతి, ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం




ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ, ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిూస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిూస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిూస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు.

ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీన్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిూస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది..లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిూస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిూన్ మంచి సంగీత విద్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీన్ హవే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయిూ?సను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిూస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిూస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిూస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎ?సఏ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయిూ?సను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిూస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూర్‌పలో 1873 అనంతరం లిపి విస్తరించింది

# వామ్మో చంపేస్తున్న 'చలిపులి'



- వేగంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు..
- వేగంగా వీస్తున్న ఈదురు గాలులు
- పొగ మంచుతో తప్పని తిప్పలు
- సర్ది, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న ప్రజలు
- రోగులతో కిటకిటలాడుతున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

ఎల్లారెడ్డి జనవరి 03 ప్రజాకలం ప్రతినిధి (గోనె శ్రీకాంత్) : ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులతో కామారెడ్డి జిల్లాలో ఒక్కసారిగా చలితీవ్రత పెరిగింది. అలాగే విపరీతంగా వీస్తున్న ఈదురు గాలులు, ఉదయం 9 గంటల వరకు కురుస్తున్న పొగ మంచుతో అటు ప్రజలు ఇటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పడిపోతున్న ఉష్ణోగ్రతల వల్ల చలికి తట్టుకోలేక అల్లాడిపోతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో దట్టమైన పొగమంచుతో వాహనదారులు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పడిపోతున్న ఉష్ణోగ్రతలు

చలిగాలుల ప్రభావంతో రాత్రితోపాటు పగటి ఉష్ణోగ్రతలు సైతం పడిపోతున్నాయి. సాయంత్రం 5గంటల నుంచి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా తగ్గుతూ తెల్లవారుజామున 3వరకు అత్యల్ప స్థాయికి చేరుతున్నాయి. సాధారణంగా పగటి ఉష్ణోగ్రతలు 35 నుంచి 40 డిగ్రీలు ఉండాల్సి ఉండగా, ఉమ్మడి జిల్లాలో 20-22 డిగ్రీలకు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రత మరీ తక్కువగా నమోదవుతున్నది.

శీతాకాలంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే కొన్ని రకాల వ్యాధులను తెలుసుకుందాం....

గొంతునొప్పి :

శీతాకాలంలో చాలా మందిని ఇబ్బంది పెట్టే ప్రధాన సమస్యల్లో గొంతు నొప్పి ఒకటి. సీజన్ మారే సమయంలో చాలా మందికి ముందుగా గొంతునొప్పి వస్తుంది. గొంతులో ఇన్‌ఫెక్షన్ కారక సూక్ష్మక్రిములు చేరడంతో ఈ నొప్పి మొదలవుతుంది. గొంతులో ఇన్‌క్షెన్‌తో మాటలు సరిగ్గా మాట్లాడలేక పోవడం, గొంతులో గరుకుగా ఉండడం వంటి సమస్యలు వస్తాయి.

ఆస్తమా:

ఆస్తమాతో బాధపడేవారు శీతా కాలంలో జాగ్రత్తగా ఉండాలి. గొంతునొప్పి, కఫం, ఛాతి బిగుతు అయ్యి శ్వాస ఆడకపోవడానికి కారణమవుతుంది. ఇది ఉబ్బసానికి కూడా దారితీస్తుంది. ఈ సమస్యలున్నవారు మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలి.

ఫ్లూ, జలుబు :

రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్న వారికి ఫ్లూ వ్యాధి ఎక్కువగా వస్తుంది. ఈ వ్యాధిగ్రస్తులు తరచుగా ముక్కు, కళ్లు, చెవులను తాకడం మానుకోవాలి. సీజన్ మారే సమయంలో చాలా మందికి దగ్గు, జలుబు వస్తాయి. చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా వచ్చే జలుబు ప్రతి ఒక్కరినీ ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ కాలంలో మరీ ముఖ్యంగా చిన్నపిల్లలు తరచుగా జలుబు, దగ్గుతో ఇబ్బంది పడుతుంటారు.

ఇతర సమస్యలు

కీళ్ల నొప్పులతో బాధపడేవారికి చలికాలం ఆ నొప్పిని మరింత ఎక్కువ చేస్తుంది. చలికాలంలో శరీరంలోని నొప్పి గ్రాహకాలు మరింత సున్నితంగా మారుతాయి. దీంతో కీళ్లలో వాపులు వచ్చి నొప్పి ఎక్కువవుతుంది. చలికాలంలో చెవి మూసుకు పోవడం, దురదతోపాటు నొప్పి సమస్యలు కూడా ఎక్కువగా వస్తాయి. అధిక చలి కారణంగా చెవిలో ఇన్‌ఫెక్షన్ సమస్య ఎదురవుతుంది. చిన్నారులు, శిశువులకు బ్రొన్కియో లిటిస్ అనే ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నది. దీంతో ఊపిరితిత్తుల గాలి మార్గాల్లో శ్లేష్మం ఏర్పడుతుంది. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.

ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఎటుచూసినా సర్ది, దగ్గు, జ్వరం వంటి వ్యాధులతో బాధపడుతూ చికిత్స కోసం వస్తున్న రోగులే కనిపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.

వృద్ధులను, చిన్నారులను వెచ్చగా ఉంచేలా చూడాలి



- డాక్టర్ ఇ రవీంద్ర మోహన్, ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్

ప్రస్తుత చలికాలంలో వృద్ధులను, చిన్నపిల్లలను ముఖ్యంగా రెండేండ్లలోపు చిన్నారులను ఎప్పుడూ వెచ్చగా ఉండేలా చూడాలి. శీతల గాలుల కారణంగా చిన్నారుల్లో ఈ మధ్య న్యుమోనియా కేసులు ఎక్కువగా కనిసిస్తున్నాయి. పిల్లల్లో జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. చిన్నారులను చలిలో తిప్పడం, తిరగనివ్వడం చేయకూడదు. చల్లని, తీపి పదార్థాలను పిల్లలకు ఇవ్వకుండా వేడివేడి ఆహారం పెట్టాలి. అలాగే ఊపిరితిత్తులు, ఆస్తమా, గుండె, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు శీతాకాలంలో జాగ్రత్తగా ఉండాలి. చిన్నారులకు, వృద్ధులకు స్వెటర్ల వంటి వెచ్చగా ఉండే దుస్తులు వేయడం ఉత్తమం. చలి తగ్గేంతవరకు వారిని బయటకు తీసుకురావద్దు. సాధ్యమైనంతవరకు వారిని వెచ్చగా ఉంచేందుకు ప్రయత్నించాలి. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అధికంగా పొగ మంచు కురుస్తున్న దృష్ట్యా వాహనదారులు ఉదయం వేళలో సాధ్యమైనంతవరకు ప్రయాణించకపోవడం మంచిది. అలాగే చర్మం పొడి బారకుండా ఉండేందుకు వైద్యులు సూచించిన క్రీమ్లను వాడడం వల్ల చర్మాన్ని కాపాడుకోవచ్చు.





# మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**ఆడపిల్లల చదువుకై పోరాడిన ధీశాలి సావిత్రి భాయి పూలే**

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ**



జనవరి 03, నర్సంపేట ప్రజాకలం ప్రతినిధి : సామాజిక విప్లవకారిణి, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, వ్యతిరేకంగా ,శూద్రుల, అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన వారు మన దేశపు తొలి ఉపాధ్యాయునిగా చరిత్రలో తిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహోన్నతమైన మహిళ రచయిత సామాజిక రుగ్మతలను నిరసించిన ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలే జీవితం మహిళా ఉద్యమాలకు ఎంతో స్ఫూర్తిదాయకం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల.రాగసుధా అన్నారు భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే గారి 193వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈసందర్భంగా జన్ను జమున అధ్యక్షతన జరిగిన సమావేశంలో వంగల రాగసుధా మాట్లాడుతూ పూలే దంపతుల కృషి వల్లనే ఈ దేశంలో కులాలకు అతీతంగా స్త్రీలకు, విద్య అందించబడుతున్నదని తద్వార సాంఘిక దురాచారాలు కొంత దూరమయ్యాయని ఈక్రమంలో ప్రభుత్వాలు అన్నిరంగాల్లో మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని మనువాద బ్రాహ్మణీయ బావజాలం పెను ప్రమాదంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో సగబాగమైన మహిళల రక్షణే సమాజ రక్షణ అందుకోసం మహనీయుల ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని కార్యకర్తలు మహిళలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య నాయకురాలు చొప్పరి పద్మ, గోనెల అనిత, గుజ్జుల ప్రియాంక, చింతకింది మనమ్మ, జన్ను నీలా, గణిపాక బిందు, గజ్జి అరుణ ,మైదం పద్మ మహమ్మద్ ఫాతిమా, మెరుగు జయ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

జనవరి03, నర్సంపేట ప్రజాకలం ప్రతినిధి ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే అని నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొనియాడారు.16వ వార్డులో



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మనువాద బానిస సంకెళ్ల నుండి మహిళలను స్వేచ్ఛ వాయులోకి తీసుకొచ్చి ఆడపిల్లల చదువుల కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమకారుని సావిత్రిబాయి పూలే అని,భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని వారి 193 జయంతి సందర్భంగా వారిని మనందరం స్మరించుకోవడం వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోని మహిళలు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరుల పాల్గొన్నారు

# మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో వార్డ్ సభ నిర్వహణ

**- సభకి టీమ్ లీడర్ గా వ్యవసాయ అధికారి రామ్ నర్సయ్య**

**- సభకి అధ్యక్షత వహించిన కౌన్సిలర్ మంచాల రామకృష్ణ**



జనవరి 3 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పురపాలక సంఘం నందు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ ముఖ్య అతిధిగా ఈ రోజు 9వ వార్డులో ఉదయం 8:00 గంటల నుండి 12:00 గంటల వరకు వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ అధ్యక్షతన వార్డు సభ నిర్వహించడం జరిగింది.ఇట్టి వార్డు సభకు టీమ్ లీడర్ అధికారిగా రామ్ నర్సయ్య వ్యవసాయ అధికారి హాజరు అయి గౌరవ ముఖ్యమంత్రి సందేశం చదివి ఆరు గ్యారెంటీలను అనగా మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం, రైతులకి కౌలు రైతులకి 15000 వేల రూపాయల రైతు బంధు సహాయం, గృహలక్ష్మి పథకం కింద 500 రూపాయలకి 500 కి గ్యాస్, గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 ల యూనిట్లు వినియోగించు కునే టట్లు ప్రకటన, ఉపాధి హామీ కింద 12000 వేల సహాయం, ప్రకటనలని వినిపించి దరఖాస్తులు తీసుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా , మున్సిపల్ కౌన్సిలర్ లు ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీ సన్మానించిన పర్వతగిరి సీఐ ఏ. శ్రీనివాస



జనవరి 03, ప్రజాకలం ప్రతినిధి : (వరంగల్/పర్వతగిరి)గత వారం రోజుల పరిధిలో రెండు ముఖ్యమైన కేసులలో ముగ్గురికి జరిమానా తో పాటు కఠిన కారాగార శిక్షలు పడడంలో వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. సత్యనారాయణ ని బుధవారం పర్వతగిరి సీఐ ఏ. శ్రీనివాస్, పర్వతగిరి ఎస్సై ఈ. వీరభద్రారావు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ పి మోహన్, కోర్టు లైసానింగ్ ఆఫీసర్ ఎం. వెంకటస్వామి లు ఓకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది.

# మాత సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి





మెట్ పల్లి, జనవరి 03 (ప్రజాకలం ప్రతినిధి) : పట్టణంలో మహాత్మా మాత సావిత్రి జ్యోతిబాపూలే 193వ జయంతి బిఎస్పి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సంధ్భంగా ముఖ్య అతిథిగా బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది పుప్పాల లింబాద్రి పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం మహిళా అభ్యున్నతికి విద్యా ప్రధానమైన అంశంగా ప్రతి మహిళ గమనించాలని పేర్కొన్నారు. సమాజంలో స్త్రీల పాత్ర ఉన్నతమైనదిగా కీర్తించారు. నాడు సావిత్రిబాయి పూలే వివక్షకు గురవుతూ తోటి మహిళల ద్వారా ఎన్నో రకాల అవమానాలు ఎదుర్కొని ముఖ్యం గా కుల వివక్షతను నిర్మూలించాలని స్వేచ్ఛ, సమానత్వాలు, లింగ బేధం రూపు మాపడం కోసం అహర్నిశలు కృషి చేశారు అని ఆయన తెలిపారు. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, సామాజి కవేత్తగా కుల మత పీడనను తొలగిం చుటలో ముందస్తుగా ఉన్న స్త్రీలలో సావి త్రిబాయి పూలే ఉన్నతమైన ఆశయాలు కలవారుగా కీర్తించారు అందువలన మహనీయుల జీవితాల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మహిళ సాధికారత సాధించుట కొరకు బీఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పుటకు ముందుకు నడవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం గురు మంత్రుల ప్రభాకర్ నాయకులు గురు మంత్రుల సురేందర్ అక్క వత్తుల నరేష్ పుట్ట మోహన్ లక్ష్మీ నరసయ్య మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మెట్పల్లి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...**

ఘనంగా సావిత్రి జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు నల్ల వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో భారతీయ సంఘ సంస్కృతిక మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు విద్యావ్యక్త రచయిత్రి బలహీన వర్గానికి చెందిన వారిని విద్యావంతులుగా కృషిచేసిన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి ఫోటోలకు పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని విద్యావంతులుగా కృషిచేసి వారిని చైతన్యవంతులుగా చేశారని వారు రచయిత్రి గా విద్యావంతులుగా ఉండి ప్రజాసేవయే కర్తవ్యంగా అందరినీ విద్యావంతులు చేయాలని తప్పరతో తపనతో కృషి చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ఆవుల శ్రీకాంత్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మాచర్ల సదానందం ,కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలి అజయ్, బీసీ నాయకులు బొమ్మల శంకర్, కృష్ణమూర్తి ,భూమేశ్వర్, సురేష్ ,ఆనందు, వరదరాజు, బాషా నరసింహారావు బిసి సంక్షేమ నాయకులు పాల్గొన్నారు .

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..**

జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రావులపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మినభారతీయ మహిళ అయిన సావిత్రిబాయి పూలే ను కొనియాడారు . ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీ చిలుకమారి శ్రీనివాస్, కొక్కుల గంగాధర్, నరసయ్య ,కిరణ్ కుమార్, జాకీర్, సుదర్శన్ రాజేశ్వరరావు ,మహేశ్వరి, ప్రతిభ, మంజుల, స్వర్ణలత, నవీన్ కుమార్, జమున,నాగేశ్వరా ఛారి, దశ కుమార్, క్రాంతి, సాబీర్ పాల్గొన్నారు.

**సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలు..**

మెట్ పల్లి మున్సిపాలిటీ ఉర్దూ మీడియం ఎదురుగా, సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శూద్రులకు, అతి శూద్రులకు విద్య కోసం ఆత్మ జ్యోతి రావు పూలే తో కలిసి విద్య వ్యాప్తికి అవమానాలు, దాడులను ఎదుర్కొని, స్త్రీల కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించి విద్య వ్యాప్తికి ఎంతగానో కృషిచేసి, భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే విగ్రహనికి పూలు పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాయ్యా రఘు, బి ఎస్ పి జిల్లా ఆర్గనైజేషన్ బత్తుల లక్ష్మణ్ నిరటి నరేందర్, గౌరుమంతుల సురేందర్, నిరటి రాజేందర్, సోమిడి శ్యామ్, అసతీ శివ, నేరెల్ల జగన్, గౌరుమంతుల ప్రవీణ్,టీచర్స్ ఎండీ సలీం,జయప్రద, మాధవీలత, ప్రమీల, మాధవి, సరస్వతి, కుల సంఘ పెద్దలు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి,జనవరి 03:(ప్రజా కలం ప్రతినిధి)ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను సూచించారు.బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి మండలంలోని కోనరావుపేట,ఎలిగేడు మండలంలోని బురహాన్ మియాపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ప్రజా పాలన కార్యక్రమంలో ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు గురించి అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మనకు వచ్చే ప్రతి దరఖాస్తును కంప్యూటర్లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాల పై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పని సరిగా స్వీకరించాలని,రేషన్ కార్డుల కోసం వచ్చే దరఖాస్తుల ను ప్రత్యేక కౌంటర్ ద్వారా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు అందించాలని,దరఖాసుదారులు ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రశీదు ఫారంలో టిక్కులు పెట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామ సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని,గ్రామ సభలో తమ దరఖాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,అంగన్వాడి ఆశా కార్యకర్తలు,రెవెన్యూ,సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.


# స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



జనవరి 03, ప్రజాకలం ప్రతినిధి (వరంగల్/పర్వతగిరి): స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి మోడల్ స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు, డిబిఎస్ఏ (దళిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్), డీఎంఎస్ఎ ( దళిత్ మైనారిటీ స్టూడెంట్ అసోసియేషన్), భీమ్ డ్రమ్ వ్యవస్థాపక అధ్యక్షులు నలిగంటి శరత్ పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నలిగంటి శరత్ మాట్లాడుతూ స్త్రీ విద్య కొరకు తన జీవితాంతం గొప్ప త్యగపూరితమైన కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రి భాయి స్ఫూర్తి తో విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని జీవితాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడి బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన పే బ్యాక్ టు ద సొసైటీ పిలుపుకు కట్టుబడి సమాజానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి, పర్వతగిరి ఎంపీటీసీలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, చౌటపల్లి సర్పంచ్ గౌరారపు రాజు, స్వేరోస్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా బాధ్యులు గారే జయరాజ్, మండల బాధ్యులు కసర్ల రాజు, డిబిఎస్ఏ నాయకులు గౌరారపు రజిని కాంత్, పర్వతగిరి మండల స్వేరోస్ నాయకులు భూక్య ప్రవీణ్, బానోత్ రమేష్, అనిల్, బొడ ప్రకాష్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్**



జనవరి 03, ప్రజాకలం ప్రతినిధి (వరంగల్/పర్వతగిరి) బుధవారం పర్వతగిరి మండల కేంద్రం, అన్నారం షరీఫ్ గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను అప్లికేషన్ ఫామ్ గురించి వివరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో జరగని విధంగా ఈ ప్రభుత్వంలో ప్రజల వద్దకే ప్రజల పాలన అని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. లబ్ధిదారులు ఇంటి వద్దకే వస్తాయని అప్లికేషన్ ఫారాలు ఏ విధంగా ఇంటికి వద్దకే వచ్చినాయో, ఆ విధంగానే సంక్షేమ పథకాలు అర్హులైన వాళ్ళ ఇంటికి వస్తాయని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ స్కూల్ల దగ్గర పెడుతున్న గ్రామసభల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు కోరారు. వారికి కావలసిన టెంట్లు గానీ కుర్చీలు గాని వాటర్ గాని తప్పనిసరి వారికి సత్ఫలి చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. పర్వతగిరి మండల కేంద్రంలో హైస్కూల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో పర్వతగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామ్ చందర్ గారి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు గొడుగు బిక్షపతి, పిన్నింటి సునీల్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, బీసీ సెల్ మండల నాయకులు కంటెం సుధాకర్, దారం పూర్ణచందర్, పర్వతగిరి కార్యాలయ ఇన్చార్జి బూత్ కన్వీనర్ శంకర్, స్థానిక ఎంపీటీసీ బొట్ల మహేంద్ర కుమార్, నాయకుల వీరస్వామి, కనకరాజు, బూత్ కన్వీనర్ అన్నారం షరీఫ్ బండి గాడి పెళ్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే కార్యక్రమం

**-సర్వే నిర్వహించిన ఫ్యామిలీ హెల్త్ కేర్ వైద్యాధికారులు**

జనవరి 3 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/చెన్నారావు పేట) వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం పాపయ్య పేట లో లో నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా రెండు దశల వారిగా సర్వే నిర్వహిస్తారు. కుటుంబానికి సంబంధించిన పెద్ద పేరును నమోదు



చేయడం జరుగుతుందని రాబోవు రెండు నెలలు వైద్యపరీక్షలు నిర్వ హించడానికి వచ్చే వైద్యాధికారుల కోసం మ్యాపింగ్ తోడ్పడుతుందని తెలిపారు. ఈనేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వేలో భాగంగా గ్రామం లో ఆరోగ్య కుటుంబ వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో, ప్రవీణ్ ఐ టీ,రాందాస్,నవీన్, జాటోతు యాకుబ్, ఎస్ఎంసి చైర్పర్సన్, చిర శేఖర్, అబ్బ దాసిరమఆశ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నున్నా రమణ మృతికి సంతాపం - నివాళి



ఖమ్మం, జనవరి 03(ప్రజా కలం న్యూస్ ) సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సోదరుడు నున్నా రమణ, ఇటీవల అకాల మరణం పొందిన తరుణంలో బుధవారం ఖమ్మంలోని సీక్వెల్ లో జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నుంచి పలువురు హాజరై రమణ గారి చిత్ర పటానికి పూల మాల వేసి,సంతాపం తెలిపి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ , ఎంపీ నామ నాగేశ్వరరావు, క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ , సీపీఎం జిల్లా నాయకులు బండి రమేష్ , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , తాళ్లూరి శ్రీకాంత్ , నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు

తల్లాడ జనవరి 3 (ప్రజా కలం న్యూస్) : సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను సత్తుపల్లిలోని మాధురి పంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. నాయకులు ఆయనకు జన్మదిన, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, యల్లంకి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), మీర్జా మైబు, గోవిందు సురేష్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం ఉద్యమకారులను అణచివేశారు

## - ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది
## - మలిదశ ఉద్యమకారుడు మండ్ల దేవన్న నాయుడు



వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి టౌన్ / జనవరి 3 / ప్రజా కలం న్యూస్ : మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత చారి తల్లి, శంకరమ్మ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా నెట్ పదవి అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు మండ్ల దేవన్న నాయుడు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ ప్రకటనలో తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరాటాన్ని గుర్తిస్తుందని వనపర్తి జిల్లాల్లో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగలేదు కాంగ్రెస్ నాయకత్వంతో త్వరలో నామినేటెడ్ పదవి ఇస్తానని ముఖ్యమంత్రి చెప్పడం. సంతోషకరం ఇదే సమయంలో అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులను ఆదుకుంటామని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలము అమరుల కుటుంబానికి పెన్షన్ మరియు ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తుండగా .గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక సందర్భాల్లో ఉద్యమకారులకు పదవి ఇస్తామని ఎలాంటి పదవులు మాత్రం ఉద్యమకారులకు ఎటువంటి పదవి ఇవ్వలేదు. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# డోలహరణ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ పెబ్బేరు/ జనవరి 3/ ప్రజా కలం న్యూస్ :
పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె .నరేందర్ కుమారుడు రాజేష్ కూతురి డోలహరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,ఏఐపీసీ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాలపల్లి మన్యం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆశన్న నాయుడు,ఎస్టి సెల్ అధ్యక్షులు రాజు నాయక్,భాస్కర్ రెడ్డి,జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి,దిలీప్, నవీన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్,చరణ్,మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

# ఇరుముడి,భక్తిశ్రద్ధలతో పూజలు

## శబరిమల కు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీ అయ్యప్ప స్వాములు బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పెండెం శ్రీనివాస్ గురు స్వామి



ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఇరుముడిని కట్టుకొని స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. శబరి యాత్రకు బయలుదేరిన స్వాములలో పత్తిపాటి ఆనంద్ కుమార్ ,నవీన్ కుమార్, పుట్ట ఆంజనేయులు, మడిగే వెంకటస్వామి, రాజేష్, బండారి కనకరాజు, పెద్దిరాజు, రాము, పెండెం గణేష్, వేణు, నరసింహులు, తదితరులు ఉన్నారు

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామపంచాయతీ క్యాలెండర్ను సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోక్కుల పాపిరెడ్డి ,సోక్కుల బాల్ రెడ్డి, రాళ్ల బండి సుగ్రీవ చారి, గురు శ్రీశైలం జాగిళ్ళ పురం సతీష్,వార్డు సభ్యుడు కృష్ణ, దేశపాండ్య పెద్ద బాలయ్య, గుంటి రమేష్, అశోక్, దాసరి గురు శ్రీశైలం, శివ గురువు, అడ్వకేట్ నటేష్ రెడ్డి, దండబోయిన మల్లేష్, దాసరి మధు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితుల ఆర్థిక సహాయం

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బోజు చంద్రమౌళి చారి అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి మిత్రులు అందరూ కలిసి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..అనంతరం కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి,మాజీ సర్పంచులు వంగ రాజిరెడ్డి, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, దొనికెన వెంకటేష్, వంగ దయాకర్ రెడ్డి, వేలిదే కనకరాజు, బచ్చు నాగరాజు ,ఆరే నరసింహులు, వడ్లబాల్ లింగం, తుర్కపల్లి చారి, గౌండ్ల సంతు, దుర్గయ్య ,బాలకృష్ణ ,వట్టిపల్లి కృష్ణ, కావలి రమేష్,కిషన్, హుస్సేన్, రత్నాల వెంకటేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కుల భరతం పట్టడం ఖాయం

## - ప్రజా పాలనలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి/ పెబ్బేరు/ జనవరి 03/ ప్రజా కలం న్యూస్ :పదేళ్ల పాలనలో అవినీతి ,అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి భరతం పట్టడం ఖాయమని దోసుకొని దాసుకున్న సొమ్మును తప్పకుండా రికవరీ చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలం శాఖపురం, రంగాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత 10 ఏళ్ల కాలంలో పెబ్బేరు మండలంలోని దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసుకున్నారని నేటి ఇందిరమ్మ రాజ్యంలో భూ కబ్జాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి నుంచి కచ్చితంగా రికవరీ చేస్తామని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ గ్రామం నుంచి వేల సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి కచ్చితంగా ప్రభుత్వ సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు అందిన వంద రోజుల్లో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయి అందుకు.సంబంధించి వారికి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక యూనిక్ కోడ్ ను క్రియేట్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ యూనిక్ కోడ్ తో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క లబ్ధిదారుడి వివరాలు.పొందుపరచబడి ఉంటాయని




ఆయన అన్నారు.బిఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని ఎవరు కూడా అధైర్య పడకూడదని ఆయన సూచించారు.కార్యక్రమంలో శాగాపురం గ్రామ సర్పంచ్ రవికుమార్, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు పద్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, గ్రామ అధ్యక్షులు పుట్ట తిరుపతయ్య, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ ఎంపీపీ వెంకటరమణ...రంగాపురం గ్రామ సర్పంచ్ గట్టయ్య, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, ప్రత్యేక అధికారి మేఘారెడ్డి, తాసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నాయకులు రామచంద్రారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# హామీలను అమలు చేస్తాం... మాట నిలబెట్టుకుంటాం




తుర్కపల్లి(ప్రజాకలం)

ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల, వీరారెడ్డి పల్లి గ్రామాల్లో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా గెలిచిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పిన ఐదు గ్యారంటీలను కూడా అమలు చేస్తామని అన్నారు. అందుకోనవే దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఇట్టి దరఖాస్తులను రేషన్ కార్డు ఉన్న లేకున్నా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాబోవు కాలంలో ఆలేరు నియోజక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ,మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్ ,తహసిల్దార్ దేశా నాయక్, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, బోళ్ల కనకలక్ష్మి, మోహన్ బాబు నాయక్, సర్పంచు జక్కుల శ్రీవాణి వెంకటేష్ యాదవ్ ,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు కుంభం వెంకటేష్, బొత్త దయానంద్, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ శాఖ ఉద్యోగులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు షగర్ల పరమేష్ యాదవ్, ఎలగల వెంకటేశ్వర్లు, కిరణ్ స్వామి, కుమార్, జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా 'సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు'

## - సావిత్రిబాయి పూలే వేషధారణలో మెరిసిన చిన్నారులు



ఎల్లారెడ్డి జనవరి 03 ప్రజా కలం ప్రతినిధి : ప్రముఖ సంఘసంస్కర్త మహిళా విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఎల్లారెడ్డి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలలు, కళాశాలు, ప్రభుత్వ కార్యాలయాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు మాట్లాడుతూ ఆమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బ్రిటిష్ కాలంలో మహిళల హక్కుల సాధన కోసం విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఈ దంపతులు ఇరువురు 1848లో పూణేలోని భీడేవాడైలో మొట్టమొదటి మహిళా పాఠశాలను స్థాపించారని తెలిపారు. అలాగే సమాజంలోని కొన్ని సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ఆమె తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థిని సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని వారు సూచించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో బండారి అక్షర అనే ఐదవ తరగతి విద్యార్థిని సావిత్రిబాయి పూలే వేషధారణ గావించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు, ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 'ప్రజాపాలన' కార్యక్రమం

## - దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఎల్లారెడ్డి జనవరి 03 ప్రజాకలం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం గత ఐదు రోజులుగా ఉద్యమంలా కొనసాగుతుంది. ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, అల్మాజిపూర్, మీసాన్పల్లి, సోమర్యాగడి తాండ లలో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం అధికారంలోకి వచ్చాక ఐదు గ్యారంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి ఐదు గ్యారంటీలను అమలు చేసేందుకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలందరూ తొందరపడకుండా జనవరి ఆరవ తేదీ వరకు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరిస్తారని ఎవరైనా గ్రామంలో అందుబాటులో లేకపోతే అప్పటివరకు దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. ప్రతి నిరుపేదకు రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు తప్పకుండా




అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు



తల్లాడ జనవరి 3 (ప్రజాకలం న్యూస్) :కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను చేశారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దయానంద్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ దగ్గులు రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, మొక్కా బసవయ్య, బొడ్డు రామ్ లక్ష్మణ్, అనుమోలు కృష్ణ, సమ్మెట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నందిమల్ల వారి ఆడపడుచుకు

# నిరంజన్ రెడ్డి ఘన నివాళులు



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్/ జనవరి 03/ ప్రజా కలం న్యూస్: మాజీ కౌన్సిలర్ నందిమల్ల చెన్నమ్మ రామస్వామి ఏకైక కుమార్తె నందిమల్ల.అశోక్ చెల్లెలు ఉందేకొటి.వరలక్ష్మి బాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది.
ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పార్థివ దేహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి నాకు అత్యంత సన్నిహిత కుటుంబంలో విషాదం చోటు చేసుకోవడం దురదృష్టం అని అన్నారు.విషయం తెలుసుకున్న మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యంగా ఉండాలని అండగా ఉంటానని అన్నారు. వరలక్ష్మి ఆత్మకు శాంతి కలగాలని నిరంజన్ రెడ్డి,రావుల కోరారు.
నిరంజన్ రెడ్డి వెంట చైర్మెన్ గట్టు యాదవ్ బి.ఆర్.ఎస్ నాయకులు ఆవుల.రమేష్,వినోద్,బాషా నాయక్,కిరణ్, బి.ఆర్ . యస్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారద,సుజాత ఉన్నారు.

# నూతన పట్టణ కమిటీలు సభ్యుల ఏర్పాటు



వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి టౌన్/ జనవరి 03/ ప్రజా కలం న్యూస్ : ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు రాయన్న సాగర్ పార్లమెంట్ అసెంబ్లీ కోకన్వీనర్ ప్రవీణ్ పెద్దమారు రాము.పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము వ్యాఖ్యలు.. ఈ కమిటీలు వేసిన మొత్తం ఉద్దేశం భారత ప్రధాని చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్తూ ప్రస్తుతం విశ్వకర్మ పథకం అమలులో ఉంది. ఇలాంటి పథకాలు పూర్తిగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లి వచ్చే ఎంపీ ఎలక్షన్లో గెలుపు వైపు దిశగా పయనించడం కొరకే ఈ కమిటీలు వేసిన ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి వార్డులో చేతివృత్తుల వారికి 18 కులాల వారికి పీఎం విశ్వకర్మ లోన్ అప్లికేషన్స్ పెట్టవలసిందిగా సూచన చేయడం జరిగిందిపట్టణ ఉపాధ్యక్షులు మోహన్ సాగర్ పికిలి వెంకటేష్ పెద్దమారు రాము అశ్విని గోవిందు నామాల రాఘవేంద్ర సాగర్ శివ గౌడ్ పట్టణ కార్యదర్శులు కడమంచి శివ గాడిదల శంకర్ డి గోవిందు లను ఏర్పాటు చేయడం జరిగింది...

## ఘనంగా సావిత్రి బాయి పూలే

# జయంతి వేడుకలు

పాలేరు జనవరి 03(ప్రజా కలం న్యూస్)ఎం.వి పాలెం లోని కాలనీ ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం గుంటి సుందర్ మాట్లాడుతూ మనదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు షుమారు రెండు శతాబ్దాల క్రితమే మహిళా విద్య కోసం పోరాడిన వీర వనిత అని కొనియాడారు. కెవిపిఎ స్రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. రెండు శతాబ్దాల క్రితము అసలు ఊహించడానికి కూడా వీలు లేని మహిళా విద్య గురించి ఆమె పోరాడటం ఎందరో మహిళలకే కాకుండా అణగారిన , బలహీన వర్గాలకు ఎంతో స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు ఏపూరి వరకుమార్., అయిలపోగుల వెంకట నారాయణ , బొబ్బిళ్ళ చందర్రావు, ఉపాధ్యాయులు కృష్ణారావు, అంగన్వాడీ సిబ్బంది పుష్ప , మరియమ్మ , తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిమాయి పూలేకు విద్యాధికారిచే నివాళి

ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 03

మహారాష్ట్ర సావిత్రిమాయి పూలే పురిటి గడ్డ. ఇదే ప్రాంతంలో సామాజిక మార్పు తీసుకొచ్చిన సంపూర్ణ జ్ఞానజ్యోతి. బుధవారం ఉదయం ముంబై బైకళ్లలోని సావిత్రిమాయి బి.ఎం.సి మరాఠీ స్కూల్ అవరణంలో ఉపాధ్యాయులచే ఆమె జయంతి ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రముఖ అథితిగా ముంబై విద్యాధికారి



(మాధ్యమిక) రాజు అమీర్ తడ్వి హాజరైయ్యారు. ట్రైనింగ్ తీసుకుంటున్న టీచర్లకు ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ సావిత్రిమాయి గురించి తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. సావిత్రిమాయి స్కూల్లు స్థాపించారు. విద్యార్థులకు చదువు నిచ్చారు. దేశానికి తొలి ఉపాధ్యాయురాలు అంటూ ఆమె గురించి చెబుతుంటారు. అయితే అసలు ఆమెను అంతవరకే పరిమితం చేయకూడదని అన్నారు. ఆమె చేసిన కార్యాలు మామూలు కావని, యావత్తు వ్యవస్థ పరివర్తన కోసం చేసిన గొప్ప యోధురాలాంటూ కొనియాడారు. జయంతి నిమిత్తంగా ఆమె సమగ్ర చరిత్రను ఉపాధ్యాయ వర్గం చదవాల్సిందిగా రాజు తడ్వి సార్ విజ్ఞప్తి చేశారు. ఆరంభంలో అథితి గారు సావిత్రిమాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఇందులో "ఇ" విభాగ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నస్రీన్ ఆర్జు, "ఇ" వార్డు బిట్ ఆఫీసర్ ఆరిఫా సలీం షేక్, వాసిమ్ షేక్, రాజేంద్ర జెనే తదితర్లు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితులకు న్యాయం జరగనున్నట్లు మంత్రి హమి

బాల్కొండ: జనవరి 03 (ప్రజా కలం ప్రతినిధి)

మోర్తాడ్ మండలంలో క్రియశీలకంగా ఉన్న నాయకులు సునీల్ కుమార్ గారు. ఇటీవల గల్ఫ్ వలస కార్మికుల సమస్యల పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. అందులో భాగంగానే రేషన్ కార్డుల్లో గల్ఫ్ కార్మికుల పేర్లను తొలగించడం వల్ల ప్రభుత్వ పథకాలకు దూరమై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రేషన్ కార్డుల్లో వారి పేర్లను తిరిగి చేర్చాలని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంఛార్జి ముత్యాల సునీల్ కుమార్ సివిల్ సప్లై మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లో కలిసి వినతపత్రం అందించారు. ఈ మేరకు మంత్రి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారని ఆయన తెలియజేశారు.



## పెన్షనర్స్ దినోత్సవం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదాద్రి భువనగిరి జనవరి 03 (ప్రజా కలం ప్రతినిధి)

ఆలేరు మండలం పట్టణ కేంద్రం దినేష్ గార్డెన్ లో బుధవారం రోజు పెన్షనర్స్ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ



విప్ బిర్లా ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని పెన్షనర్ సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షనర్స్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే కాలంలో పెన్షనర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతినెల గత ప్రభుత్వాల కంటే మెరుగుగా మా ప్రభుత్వం పెన్షనర్లకి మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతకింది మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు దామోదర్ ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి ఆర్గనైజర్ కార్యదర్శి తోట మల్లయ్య తదితరు పాల్గొన్నారు

## ప్రతి గడపగడపకు గ్యారంటీలను చేరవేస్తాం

### - ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదాద్రి భువనగిరి జనవరి 03 (ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలంలో గంధ మల్ల వీరారెడ్డి పల్లె గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభల్లో అభయాసం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తూ అనంతరం గ్రామసభలో ప్రజల సమక్షంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజా సంక్షేమ ఫలాలను అందించాలని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లిగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన అభివృద్ధి ఫలాలను నియోజకవర్గంలోని ప్రతి గడపగడప గ్రామ గ్రామాలకు చేరేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణి ఎంపిటిసి కానుగంటి శ్రీనివాస్ అధికారులు జడ్పిసిఓ కృష్ణారెడ్డి స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ఎంపీడీవో ఉమాదేవి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




జాతీయ బీసీ సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

- మహిళా ఉపాధ్యాయురాళ్లకు ఘన సన్మానం - ఆకట్టుకున్న విద్యార్థినిల సాంస్కృతిక ప్రదర్శనలు



ఎల్లారెడ్డి జనవరి 03 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు పాఠశాల విద్యార్థినిలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలో మహిళ విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని అన్నారు. మొట్టమొదటగా 1848లో మహారాష్ట్ర పూణేలోని బిడైవాడలో దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో ఏర్పాటు చేశారని తెలిపారు.

స్త్రీలకు విద్య అందించాలనే గొప్ప సంకల్పంతో ఆమె పని చేశారని అన్నారు. దీంతోపాటు సమాజంలోని అనేక సామాజిక రుగ్మతల పట్ల భర్త సహకారంతో సావిత్రిబాయి పూలే విశేషంగా పోరాడారన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్క విద్యార్థిని, మహిళ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం పలువురు మహిళా ఉపాధ్యాయురాళ్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బిట్ల సురేందర్, ఎంఈఓ ఏవిఎం వెంకటేశం, ఐసిడిఎస్ సిడిపిఓ సరిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్న లక్ష్మన్, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్, సిద్ధిరాములు, శంకరయ్య, సోమన్న, మహిళా ఉపాధ్యాయినులు, ఆయా పాఠశాలల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో మాతా సావిత్రిబాయి పూలే 193 వ జయంతిని ఘనంగా నిర్వహించిన ? పూలే విగ్రహ ప్రతిష్టపన కమిటీ



ఆర్మూర్:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 03 ఆర్మూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో పూలే విగ్రహ ప్రతిష్టపన కమిటీ మరియు బీసీ,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం రోజు క్రాంతిదర్శి,సంఘ సంస్కర్త,మాతా సావిత్రిబాయి పూలే 193వ. జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యమాద్రి భాస్కర్, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, మాదిగ కులాల యునైటెడ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ముగా ప్రభాకర్,ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లన్న లుపాల్గొని నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, తొలి ఉపాధ్యాయిని, రచయిత్రి, అనగారిన వర్గాల తల్లులెందరినో అక్షర జ్ఞానంతో మేల్కొలిపి జ్ఞాన పరిమళాలు వీచేలా పుడమిని పునీతం చేసిన గొప్ప సామాజిక విప్లవ శీలి అమ్మ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రి బాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పులే భార్య అని కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి అని అన్నారు ఆధునిక విద్య ద్వారానే స్త్రీవిముక్తిసాధ్య పడుతుందనిబలంగా నమ్మి ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిదన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యా వ్యవస్థ కు ,మూఢనమ్మకాలకు, చతుర్వర్ణవ్యవస్థ కు, సతిసహగమనానికి వ్యతిరేకంగా,వితంతు పునర్వివాహ పద్ధతి కి, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించి జీవిత చరమాంకం వరకు పొరడరన్నారు నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశరని ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే పోరాటం మనకు స్ఫూర్తిదాయకం ఆమె జీవితాన్ని నేటి యువతకు రేపటి సమాజానికి తెలియచెప్పాల్సిన బాధ్యత మన మీద ఎంతైనా ఉంది మనం ఆమెను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు ఆమె ఆశయాన్ని తీసుకెళ్లడమే ఆమెకు మనమిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వాదులు హెట్పల్లి నారాయణ,పింజ పెద్ద బోజన్న,టీచర్ రాజన్న,ఎల్టీ కుమార్ ,జిజిరాం,పింజ అశోక్,కొంతం పూర్ణ చందర్,జన్నపల్లి రంజిత్, రచర్ల సాయిరాం,జాధవ్ రాజు,వికాస్,భారత్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే

- సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి

- రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 03.

భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్టా రాజు అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ కాలంలో భారతదేశంలో మహిళలను వంటింటికి మాత్రమే పరిమితం చేశారు. సావిత్రిబాయి పూలే కృషి వలన ప్రస్తుతం మహిళలు అంతరిక్షంలోకి కూడా వెళ్లగలుగుతున్నారు. మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో సమానంగా రాణించగలుగుతారు. మహిళలకు చదువు నిరాకరించిన రోజులలో అగ్ర కులాల నుండి ఎన్నో అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో తన భర్త జ్యోతిరావ్ పూలే సహకారంతో విద్య నేర్చుకొని ఉపాధ్యాయురాలిగా శిక్షణ పొంది 1848 సంవత్సరంలో దేశ చరిత్రలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా పూణేలో మొదటి ఉచిత పాఠశాల స్థాపించి మహిళలను విద్యావంతులుగా చేశారు. ఆ రోజుల్లో శూద్రుల విద్యకొరకు హంటర్ కమిషన్ కి మొదటి విజ్ఞాపన పత్రం ఇచ్చి మనకి విద్య అందేలా పోరాటం చేసిన పుణ్య దంపతులే మహాత్మా జ్యోతీరావుపూలే, సావిత్రిబాయి పూలే. ప్రజలంతా నిజమైన చరిత్ర తెలుసుకుని నిత్యం చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. విద్యాభివృద్ధికి, మహిళ అభ్యున్నతికి, సమాజ



చైతన్యానికి ఏమాత్రం కృషి చేయని వ్యక్తుల పేరు మీద ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం బడుగు బలహీన వర్గాల పట్ల మనువాద ఆధిపత్య కులాల కుట్ర అన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని అనాథలు, నిరుపేదలు, ప్లేగు వ్యాధిగ్రస్తులు, మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉత్తమ గురువు సావిత్రిబాయి పూలే అన్నారు. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ జర్నలిస్టులు మన్నె గణేష్, కనక స్వామి, కొంగరి శ్రీనివాస్, రాంసాగర్ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర నాయకులు పరశురాములు, దళిత బహుజన సంఘాల నాయకులు నవీన్, నాగరాజు, సాయికుమార్, భాను ప్రసాద్, నిఖిల్, రవి, సత్యనారాయణ గౌడ్, కనకయ్య, లింగం, లక్ష్మయ్య, వేణు, వంశీ, యాదయ్య, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు నాగిరెడ్డిపేట మండలంలో...

### - పర్యటించనున్న ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

ఎల్లారెడ్డి జనవరి 3 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్రావు గురువారం నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపేట మండలంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ముందుగా మండలంలోని మాసన్ పల్లి, బెజుగం చెరువు తండా, నాగిరెడ్డిపేట గ్రామాలలో ఎమ్మెల్యే ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతారన్నారు. అనంతరం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడతారన్నారు. అక్కడి నుండి నేరుగా పోచారం ప్రాజెక్టుకు వెళ్లి యాసంగి పంటకు గాను నీటిని విడుదల చేస్తారని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఎల్లారెడ్డి జనవరి 03 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న పలువురు ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు బుధవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు



సమావేశంలో బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు రమేష్, నరేష్ మల్లేష్ లను తోటి సిబ్బంది ఘనంగా సన్మానించారు. వీరు ఇప్పటివరకు పాఠశాలకు, విద్యార్థులకు అందించిన సేవలను గుర్తుచేసుకొని తోటి ఉపాధ్యాయులు కొనియాడారు. కాగా వీరిలో రమేష్ నిజామాబాద్ పాఠశాలకు బదిలీపై వెళుండగా నరేష్ నెమ్లి, మల్లేష్ పాల్వంచ పాఠశాలలకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, సురేష్, ఆసిఫ్, రవీందర్, శ్రీను, కవిత, విజయ్, శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఏనుగు సతీష్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాన్యుడు కు ఉచిత వైద్యం అందించడమే జగన్ అన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యం

## జగన్ అన్న సురక్ష దేశానికీ ఆదర్శం

ఎటపాక ఎంపీపీ కాక కామేశ్వరి,ఎటపాక సర్పంచ్ కారం

వెంకటేశ్వర్లు,ఎటపాక సచివాలయ కన్వీనర్ కురినాల వెంకటేశ్వర్లు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 2:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని,గౌరవ ఎమ్మెల్యే అనంత బాబు ,గౌరవ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు...ఎటపాక హెడ్ క్వార్టర్ లోని ఎటపాక సచివాలయంలో ఎటపాక ఎంపీపీ కాక కామేశ్వరి,ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు,ఎటపాక సచివాలయ కన్వీనర్ కురినాల వెంకటేశ్వర్లు



లాంఛనంగా ప్రారంభించారు...అన్ని విభాగాలకు చెందిన వివిధ రకాల నిపుణత కలిగిన డాక్టర్లు అందుబాటులో ఉండగా సచివాలయ పరిధిలో ఉన్నటువంటి గ్రామస్తులు ఈ చక్కని సదవకాశాన్ని ఉపయోగించుకొని తమకు ఉన్నటువంటి అనారోగ్య దీర్ఘకాలిక సమస్యలను అక్కడ ఉన్నటువంటి డాక్టర్లకు చూపించుకొని, తమకు ఉన్నటువంటి సమస్యను బట్టి పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవడం జరుగుతుంది, రాష్ట్రంలో ఉన్నటువంటి పేద మధ్యతరగతి ప్రజలకు ఇటువంటి కార్యక్రమం ఒక సంజీవినిలా పనిచేస్తుంది అని గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని, తను చేస్తున్నటువంటి సంక్షేమాన్ని ప్రజలందరూ ఆశీర్వదిస్తున్నారు...ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ పద్మావతి,ఈ వో ఆర్ డీ గంగరాజు, డాక్టర్ టీ. వి ప్రత్యూష మెడికల్ ఆఫీసర్, డాక్టర్ సాయి కిషోర్ ఎండీ జనరల్ మెడిసిన్,డాక్టర్ శశికళ గైనకాలజిస్ట్, డాక్టర్ విష్ణు ప్రియ మెడికల్ ఆఫీసర్,పి హెచ్ సీ అరుంధతి, వీ హెచ్ సీ సీత, ఎటపాక సచివాలయ సిబ్బంది,ఏ ఎన్ యం లు,ఆశా వర్కర్లు,వాలంటీర్లు,యటపాక బీ ఎల్ ఏ మాచర్ల బాబు రావు, సీనియర్ నాయకులు, సీనియర్ నాయకులు కాక వెంకటేశ్వర్లు, సజ్జా సింహాచలం,యటపాక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ప్రముఖ న్యాయవాది అధ్యర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 2

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు, సంఘసంస్కర్త మాతృమూర్తి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మాతృమూర్తి సావిత్రి



బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ క్రాంతిజ్యోతి మాతా సావిత్రి భాయి పూలె తొలి మహిళా సంఘ సంస్కర్త, ఉద్యమ కారిణి, రచయిత్రి అని ఆమె మన భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, నిమ్నకులాల వారితోపాటు మనువాద పీడితులైన అగ్రవర్ణ స్త్రీల అభ్యున్నతికి కూడా అనితర సాధ్యమైన కృషి చేసిన తొలి మహిళా సంఘ సంస్కర్త. ఉద్యమ కారిణి అని మహిళలంతా సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకుని మహిళా అభ్యున్నతికీ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవులూరి సత్యనారాయణ, అవులూరి రజిని, పేరాల సూర్యనారాయణ, పేరాల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి జగన్ అక్కర్లేదని సర్వేలు చెబుతున్నాయి: చంద్రబాబు

మంగళగిరి జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

గాడితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరముందని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, మాజీ మంత్రి దాడి వీరభద్రరావుతో పాటు వివిధ జిల్లాలకు చెందిన వైకాపా నేతలు, కార్యకర్తలు తెదేపాలో చేరారు.

చంద్రబాబు వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, ఇంత దారుణమైన సీఎంని, పాలనను ఎప్పుడూ చూడలేదు. ఈ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చినా.. అభివృద్ధి మాత్రం కుంటుపడింది. వైకాపా పాలనలో రాష్ట్రాన్ని అప్పులమయం చేశారు. పాఠశాలల భవనాలకు రంగులు వేయడమే అభివృద్ధి కాదు. అందులో చదువుకున్న విద్యార్థులకు మంచి ఉద్యోగాలు వస్తే.. అదే నిజమైన విద్యాభివృద్ధి. తెదేపా హయాంలో 100 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. కానీ, వాటన్నింటినీ వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది. విదేశీ విద్య కోసం ఒక్కొక్కరికి రూ.15లక్షలు ఆర్థిక సాయం చేసిన పార్టీ తెదేపా. ఎమ్మెల్యేలను బదిలీ చేయడం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వైకాపా నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. అందుకే ఎమ్మెల్యేలు, మంత్రులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తుంటే మీరు, మీ ఇంటెలిజెన్స్ ఏం చేస్తోంది? ఎవరికి కావాల్సింది వారు దోచుకుతిన్నారు. ఇప్పుడేమో సర్వేల పేరుతో నాటకాలాడుతున్నారు. రాష్ట్రానికి జగన్ అక్కర్లేదని సర్వేలు చెబుతున్నాయి. ఇసుక, మద్యం దందాలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. ప్రజా వ్యతిరేకత రాగానే ఎమ్మెల్యేలను మారుస్తున్నారు.

జగన్.. రాజధాని మార్చలేవు, విశాఖపట్నం వెళ్లలేవు. ఏప్రిల్ తర్వాత తెదేపా ప్రభుత్వమే వస్తుంది. మంచికి.. చెడుకీ తేడా తెలియని వ్యక్తి జగన్. తెదేపా-జనసేన అధికారం కోసం ప్రయత్నించడం లేదు. 5కోట్ల మంది ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జగన్ రాజకీయాల్లో లేకపోతే రాష్ట్రంలో ఇంత విధ్వంసం జరిగేది కాదు. పార్టీనే కాకుండా రాష్ట్రాన్ని కూడా గందరగోళంలోకి నెట్టారు" అని చంద్రబాబు విమర్శించారు.

# జగ్గంపేట వైకాపా ఇన్చార్జిగా తోట నరసింహం

జగ్గంపేట : కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జిగా తోట నరసింహం పేరును అధికారికంగా మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించడంతో జగ్గంపేటలో వైసీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు..మంగళవారం రాత్రి జగ్గంపేట మెయిన్ రోడ్ లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వీట్స్ పంపిణీ చేసి, భారీ బాణసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ నేత అత్తులూరి సాయిబాబా మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి తోట నరసింహం కు జగ్గంపేట ఇన్చార్జి ప్రకటించడం జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. 2024 లో వైసీపీ విజయానికి కార్యకర్తలు అందరి సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.

## సంబరాలు జరుపుకున్న పార్టీ నేతలు

మరోసారి జగన్ ను ఏపీ ముఖ్యమంత్రిగా చేస్తామన్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో వైసీపీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలోని తోట నరసింహం స్వగృహానికి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, చేరుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అటు కొడుకు..ఇటు కూతురు

కడప, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

వైఎస్ విజయమ్మ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కుటుంబంలో జరుగుతున్న వ్యవహారాలతో సతమతమవుతున్నారు. కుమారుడు జగన్ వైపు ఉండాలా? కుమార్తె షర్మిల వెంట నడవాలా? అన్నది తెలియక సందిగ్ధంలో పడ్డారు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత కాలం ఆయనతో వేదికలు పంచుకోవడమే తప్ప.. ఏనాడు రాజకీయాలు చేసిన దాఖలాలు లేవు. ఆయన అకాల మరణంతో కుమారుడు జగన్ రాజకీయ భవిష్యత్తు కోసం బయటకు రావాల్సి వచ్చింది. అటు కుమార్తె తెలంగాణలో పార్టీ పెట్టడంతో ఆమె వెంట నడవాల్సి వచ్చింది. అయితే షర్మిల యూటర్న్ తీసుకోవడంతో ఎవరు వైపు నిలవాలా అని.. నడిరోడ్డుపై విజయమ్మ నిలబడ్డారు. వైసిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీ గౌరవ అధ్యక్షురాలిగా వైఎస్ విజయమ్మ కొనసాగారు. అయితే రెండేళ్ల కిందట ఆ పదవి నుంచి తప్పుకున్నారు. ఏపీలో తన కుమారుడు జగన్ అనుకున్నది సాధించారని.. ఇప్పుడు ప్రజలు అండగా ఉన్నారని.. అందుకే నేను విడిచిపెట్టిన పరవాలేదని చెప్పి గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు బిడ్డలు రాజకీయం చేస్తారని.. ఒకరిపై ఒకరు పోటీ చేయరని క్లారిటీ ఇచ్చారు.

కానీ అలాంటి పరిస్థితి లేదని తాజాగా తేలిపోయింది. ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునేందుకు సిద్ధపడ్డారు. దీంతో ఎటువైపు వెళ్ళాలో తెలియడం లేదు విజయమ్మకు. ఆమె రాజకీయంగా బయటకు రాకపోవచ్చు కానీ.. షర్మిల తో మాత్రం ఉండే అవకాశం ఉంది. అయితే ఆమె ఎలా చూసుకున్నా షర్మిల వైపు మొగ్గు చూపే పరిస్థితులు మాత్రం కనిపిస్తున్నాయి. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో జగన్ కు సీఎం పోస్ట ఇప్పించాలని విజయమ్మ ప్రయత్నించారు. అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కి కలిసి విజ్ఞప్తి చేశారు. కానీ ఆమె నుంచి సానుకూలత రాలేదు. దీంతో జగన్ వైసీపీని ఏర్పాటు చేశారు. హై కమాండ్ ఆగ్రహానికి గురయ్యారు. జైలు జీవితం కూడా అనుభవించారు. ఆ సమయంలో విజయమ్మ కీలక పాత్ర పోషించారు. పార్టీ గౌరవ అధ్యక్షురాలి పదవితో పాటు 2014 ఎన్నికల్లో విశాఖ లోక్ సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఓటమి తప్పలేదు. అయినా సరే జగన్ ను వీడలేదు. గత ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కుమారుడి కోసం మద్దతు కూడగట్టారు. ప్రజల కోసం ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఆమె ఆకాంక్షకు అనుగుణంగా జగన్ అధికారంలోకి వచ్చారు. కానీ షర్మిల తో తలెత్తిన విభేదాలతో జగన్ కు విజయమ్మ దూరమయ్యారు. తాము ఒకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్టు.. తెలంగాణ రాజకీయాల్లో షర్మిల రాణించలేకపోయారు. ఏపీకి రావాల్సిన అనివార్య పరిస్థితి ఎదురయ్యింది.

దీంతో విజయం పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఒకవైపు అధికారంలో ఉన్న కుమారుడు.. మరోవైపు తన భర్త చివరి వరకు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ లో కుమార్తె. దీంతో ఎటు వెళ్లాలో తెలియక విజయమ్మ మధనపడుతున్నారు. కొద్దిరోజులపాటు సైలెంట్ గా ఉంటారని తెలుస్తోంది.

# వారసులు... కొత్త ముఖాలు

## సెకండ్ లిస్ట్ లెక్క ఇదీ

విజయవాడ, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

వైసీపీలో వారసులకు ఇన్‌ఛార్జిల పోస్టులు దక్కాయి. ఇదీ ఓవరాల్‌గా వైసీపీ సెకండ్ లిస్ట్ సారాంశం!. రెండో జాబితాలో 27 నియోజకవర్గాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటిస్తే అందులో 16 కొత్త ముఖాలు కనిపించాయ్!. వీళ్లల్లో ఐదారుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేల వారసులు ఉన్నారు. తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి స్థానంలో అతని కుమారుడు అభినయ్‌రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించింది. అలాగే, చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్థానంలో ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డికి, గుంటూరు ఈస్ట్‌లో షేక్ ముస్తఫా ప్లేస్‌లో అతని కుమార్తె షేక్ నూరి ఫాతిమాకు, మచిలీపట్నంలో పేర్ని నాని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి అలియాస్ కిట్టుకి, రామచంద్రపురంలో పిల్లి సుభాష్ కుమారుడు పిల్లి సూర్యప్రకాష్‌కు, పోలవరంలో తెల్లం బాలరాజుకు బదులుగా అతని భార్య తెల్లం రాజ్యలక్ష్మికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది వైసీపీ. ఈ ఆరుగురే కాకుండా మరో పది మంది కొత్తవాళ్లు ఉన్నారు. హిందూపురం పార్లమెంట్ స్థానానికి జె.శాంతను ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించారు. అలాగే, రాజాం, అనకాపల్లి, పి.గన్నవరం, జగ్గంపేట, కదిరి, యర్రగొండపాలెం, ఎమ్మిగనూరు, పాడేరు, విజయవాడ వెస్ట్ నియోజకవర్గాల్లో కొత్త ముఖాలను తెరపైకి తెచ్చింది వైసీపీ.

వారసులు: తిరుపతి ? భూమన అభినయ్‌రెడ్డి (భూమన కరుణాకర్‌రెడ్డి కుమారుడు)

చంద్రగిరి ? చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి (చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు)

గుంటూరు ఈస్ట్ ? షేక్ నూరి ఫాతిమా (షేక్ ముస్తఫా కూతురు)

మచిలీపట్నం ? పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) (పేర్ని నాని కుమారుడు)

రామచంద్రపురం ? పిల్లి సూర్యప్రకాష్ (పిల్లి సుభాష్ కుమారుడు)

పోలవరం ? తెల్లం రాజ్యలక్ష్మి (తెల్లం బాలరాజు సతీమణి)

కొత్త ముఖాలు : జె.శాంత ? హిందూపురం పార్లమెంట్

తాలె రాజేష్ ? రాజాం

మలసాల భరత్ ? అనకాపల్లి

విప్పర్తి వేణుగోపాల్ ? పి.గన్నవరం

తోట నరసింహం ? జగ్గంపేట

మక్బూల్ అహ్మద్ ? కదిరి

తాటిపర్తి చంద్రశేఖర్ ? యర్రగొండపాలెం

మాచాని వెంకటేష్ ? ఎమ్మిగనూరు

ఎం.విశ్వేశ్వరరాజు ? పాడేరు

షేక్ ఆసిఫ్ - విజయవాడ వెస్ట్

175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా ఇన్‌ఛార్జ్‌ల నియామకం జరుగుతోందని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రజాదరణ, సమర్థత, వైసీపీ నాయకత్వంపై ఉండే నమ్మకం.. ఇవన్నీ చూశాకే ఎంపిక చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు సెకండ్ లిస్ట్‌ను గమనిస్తే, అత్యధికంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 7చోట్ల మార్పులు జరిగాయ్. ఆ తర్వాత ఉమ్మడి విశాఖ, అనంతపురం జిల్లాల్లో ఐదేసి చొప్పున ఛేంజెస్ చేసింది వైసీపీ. ఇక, ఉమ్మడి కృష్ణాజిల్లాలో మూడు చోట్ల, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండు చోట్ల మార్పులు జరిగాయ్. అలాగే, శ్రీకాళం, ప్రకాశం, కర్నూలు, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఇన్‌ఛార్జ్‌లను మార్చింది.

# సెకండ్ జాబితా కలకలం

విజయవాడ, జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):

ఏపీలో వైఎస్ఆర్ సీపీ కొత్త ఇన్‌ఛార్జిల రెండో జాబితా విడుదల అయింది. ఈ లిస్టును మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. ఈసారి 27 మందితో కొత్త ఇన్‌ఛార్జిల జాబితాను విడుదల చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే ప్రామాణికంగా, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని ఈ జాబితా తయారు చేసినట్లు తెలిసింది.

తిరుపతి – భూమన అభినయ రెడ్డి

గుంటూరు ఈస్ట్ – షేక్ నూరి ఫాతిమా

కదిరి బీఎస్ మక్బూల్ అహ్మద్

ఎర్రగొండపాలెం (ఎస్సీ)– తాటిపర్తి చంద్రశేఖర్

ఎమ్మిగనూరు – మాచాని వెంకటేశ్

పాడేరు – విశ్వేర రాజు

అరకు – గొడ్డేటి మాధవి

రామచంద్రపురం – పిల్లి సూర్యప్రకాష్

పి గన్నవరం – వేణుగోపాల్

పెనుగొండ – ఉషశ్రీ చరణ్

కళ్యాణదుర్గం – తలారి రంగయ్య

పత్తిపాడు – వరుపుల సుబ్బారావు

మచిలీపట్నం – పేర్ని కృష్ణమూర్తి

విజయవాడ సెంట్రల్ – వెల్లంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ వెస్ట్ – షేక్ ఆసిఫ్

చంద్రగిరి – చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

రాజాం (ఎస్సీ) – తాలే రాజేష్

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - గ్రామ సర్పంచ్ శ్యామల కుమార్

దుబ్బాక దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 03.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్ ప్రారంభించారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో స్థానిక సర్పంచ్ శ్యామల కుమార్ ప్రజా పాలన ఉద్దేశించి మాట్లాడుతూ గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ బుధవారం రోజు నుండి నాలుగు రోజులు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చుకోవాలని ఆమె అన్నారు. కొత్త రేషన్ కార్డు కావాలనుకున్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అన్నా రెడ్డి వెంకటరెడ్డి, ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, ఉప సర్పంచ్ కడారి మల్లేశం, వార్డు మెంబర్లు, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఏపీఓ రాజు, ఏఎస్ఐ సాయిలు, సెక్రటరీ రాజేష్, అంగన్వాడీ టీచర్లు, ఇతర ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పురుషోత్తపట్నంలో గ్రామసభకు ముఖ్యఅతిథిగా గుండాల ఎంపిటిసి



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 3 అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం పరిధి పురుషోత్తపట్నం గ్రామంలో బుద్ధ ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో భాగంగా, బాలల గ్రామసభ, మహిళల గ్రామసభ, మరియు జనరల్ గ్రామ సభ జరగగా ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ, బాలల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, మరియు విద్యాపరంగా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న వాటి గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మహిళా గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, మహిళలను ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి దిశగా, రాష్ట్రము లో ప్రథమ స్థానాన్ని నిలుపుతూ, మహిళలకు పెద్ద పీఠం వేసి, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో చేయూత, వైయస్సార్ ఆసరా అమ్మఒడి, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశ పెట్టి రాష్ట్ర మహిళలకు లబ్ది చేకూరె విధంగా ప్రణాళిక రూపొందించారనీ తెలిపారు.

అనంతరం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ మాట్లాడుతూ, ఈ ప్రభుత్వంలో పిల్లలకు, మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాల ద్వారా ఎంతో మేలు జరిగినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి దామెర్లరేవతి మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, ఆడవారికి కూడా 50% పదవులు కట్టబెట్టారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం జరిగిన జనరల్ గ్రామసభలో, పంచాయతీ ఖర్చుల గురించి సెక్రటరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, సెక్రటరీలు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, డ్వాక్రా లీడర్లు, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 03.

ఏ పని చేయకుండా స్నేహితులతో ఖాళీగా తిరుగుతున్నాడని ఏదైనా పని చేసుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో చోటు చేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన ఎల్లోల్ల వినయ్ (16) వీరిది చాకలి వృత్తితో పాటు వ్యవసాయం, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబం. వినయ్ నిత్యం ఎలాంటి పని చేయకుండా గ్రామంలో స్నేహితులతో జులాయిగా తిరుగుతున్నాడని, తల్లిదండ్రులు అలా ఖాళీగా తిరికితే కాలం వృధా అవుతుంది తప్ప ఏమి రాదని ఏదైనా పని చేసుకోవాలని మందలించారు. అది మనసులో పెట్టుకున్న వినయ్ జీవితంపై విరక్తి చెంది 29 డిసెంబర్ 2023 శుక్రవారం గ్రామ సమీపంలోని పాఠశాల వద్ద పురుగుల మందు సేవించాడు. అట్టి విషయాన్ని తన మొబైల్ స్టేటస్ పెట్టుకున్నాడు. అది గమనించిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాల వద్ద ఉన్న వినయ్ దగ్గరికి



చేరుకొని చికిత్స నిమిత్తం హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు.

అక్కడ చికిత్స పొందుతుండగా మళ్లీ అక్కడ నుండి ఆర్వీఎం లక్ష్మక్క పల్లి ఆర్వీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం వినయ్ మృతి చెందాడు. ఖాళీగా తిరిగే బదులు ఏదైనా పని చేసుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో వినయ్ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి తండ్రి ఎల్లోల్ల చంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్సై అరుణ్ తెలిపారు.

# సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకుందాం

## -సమాజం మార్పుకై ప్రయనిద్దాం- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

గజ్వేల్:03 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

సావిత్రి బాయిపూలే సేవలు మరువలేనివని సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుందాం సమాజ మార్పు కై పయనిద్దామని తన 193జయంతి సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం గజ్వేల్ నియోజకవర్గం లోని అనంతరావుపల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. స్త్రీ విద్య కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారన్నారు. తన ఇంటినే పాఠశాలగా మార్చి ఎంతో మందికి విద్యను అందించారని ప్రశంసించారు. తన భర్త జ్యోతిరావుపూలేతో కలిసి ఆనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుల బాటలో మనం నడువాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గద్ద రాజు, గద్ద కనుకరాజు, మంకిడి శరత్, బైరం రాజు పిల్లలు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి లక్ష్యం - మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్:03 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి లక్షం అని మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణం లోని రెండవ వార్డ్ లో ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సందర్శించారు. అనంతరం తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ పరిశీలించి, డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న ఎఫ్ ఎస్ టి పి పనులను పరిశీలించి కార్మికులకు తగు సూచనలు చేశారు అలాగే ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత లో భాగస్వాములు కావాలని అన్నారు గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్టు అందుకు ప్రజల సహకారం కావాలని కోరారు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళి తో పాటు, రెండవ వార్డ్ కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అయ్యప్ప ఇరుముళ్ల కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి

**మహేశ్వరం జనవరి 03 (ప్రజా కలం):**
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో శ్రీ రాజరాజేశ్వరి శివగంగ ఆలయంలో అల్లే కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప ఇరుముళ్ల కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లురి రాజు, మంత్రి బలరాజ్, షరీఫ్, జంగయ్య, నర్సింహా, అనిల్, శివ, రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డును రద్దు చేయండి

### బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

**మహేశ్వరం జనవరి 03 (ప్రజా కలం):**
నాకు తెల్ల రేషన్ కార్డును రద్దు చేయాలని బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. 15, 16, 17,18 వార్డులకు సంబంధించి వార్డు సభ బాలాపూర్ ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ




ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వం మీద ఆధారపడడం అవసరం లేని వారు తాము స్వచ్ఛందంగా ప్రభుత్వ పథకాలు అందే తెల్ల రేషన్ కార్డును రద్దు చేసుకుంటే, అవసరం ఉన్న లక్షల మంది నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని శేఖర్ అన్నారు. దీనివల్ల పేదరిక నిర్మూలన జరుగుతుందని సందేశం ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు బాగుపడాలి అని హితోతులు పలికే నాయకులు మరియు ధనవంతులు తమ తమ తెల్ల రేషన్ కార్డులను రద్దు చేసుకోవాలని ఇబ్రాం శేఖర్ పిలుపునిచ్చారు.

## అమనగల్ ఎక్సైజ్ సీఐకి శుభాకాంక్షలు తెలిపిన విజయ్ రాథోడ్

**అమనగల్, రంగారెడ్డి, జనవరి 03 (ప్రజా కలం):**
అమనగల్ మండల ఎక్సైజ్ శాఖ సిఐ బధ్యా నాథ్ చౌహాన్ ని,అమనగల్లు మండల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో కెఎన్ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ మర్యాదపూర్వకంగా




బుధవారం కలిశారు,ఈ సందర్భంగా సీఐ బధ్య నాథ్ చౌహాన్ గారికి పుష్పగుచ్ఛం, శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైరాం నాయక్.రాజ్ కుమార్. మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ యాదవ్

**కడ్తాల్, రంగారెడ్డి, జనవరి 03 (ప్రజా కలం):**




కడ్తాల్ ఎస్ ఎల్ ఆర్ గార్డెన్స్‌లో అమనగల్ మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య మనవడి మొదటి పుట్టినరోజు వేడుకలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ చిన్నారుని ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ కడ్తాల్ వైస్ ఎంపీపీ ఆనంద్, గంప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు సావిత్రి బాయి పూలే ఆదర్శం

### సావిత్రి బాయి పూలే 193వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

**హైదరాబాద్ జనవరి 03 (ప్రజా కలం):**
సావిత్రి బాయి పూలే నాడు వేసిన విద్య పునాదులే నేడు మనకు ఆదర్శ అడుగుజాడలని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. బుధవారం సోమాజీగూడ, ప్రెస్ క్లబ్ లో జరిగిన ఆదర్శ మహిళా ఉపాధ్యాయులకు, తెలంగాణ ఉద్యమకారిణులకు, మహిళా పాత్రికేయులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న మహిళలు ఇంకెన్నో విజయాలను సాధించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మహిళల్లో పోరాడే శక్తితో పాటు, సమస్యలను ఎదుర్కొనే శక్తి కూడా పెరగటం ఎంతో ఆహ్వానించదగ్గ పరిణామం అని ఆమె పేర్కొన్నారు. నేటి మహిళలకు సావిత్రి బాయి పూలే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మాజీ చైర్మన్ బి.ఎస్.రాములు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారతీయ తొలి ఉపాధ్యాయురాలని 193 ఏళ్ళ తర్వాత కూడా ఆమె జయంతిని ఇంత గొప్ప స్థాయిలో జరుపుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన భారతీయ ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ ఆదర్శ మహిళా ఉపాధ్యాయులకు, తెలంగాణ ఉద్యమకారిణులకు, మహిళా పాత్రికేయులకు, సామాజిక వేత్తలను పెద్ద ఎత్తున సన్మానించుకోవడం మనల్ని మనం సన్మానించుకున్నట్లేనని, ప్రతి ఏడాదిలాగే ఈ



ఏడాది కూడా సుమారు డెబ్బై మంది మహిళలను సన్మానించామని ఆయన అన్నారు.
భారత ఓబీసీ సమాఖ్య జాతీయ ప్రధానకార్యదర్శి, ప్రముఖ సీనియర్ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరావు మాట్లాడుతూ 193వ జయంతిని వైభవంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, కరోనా సమయంలో ఓ నాయకురాలిగా కాకుండా ఓ మహిళాగా సీతక్క చేసిన సేవలు చూసి దేశం యావత్తూ ఎంతో గర్వించిందని అన్నారు. అనంతరం సుమారు డెబ్బై మంది మహిళా ప్రముఖులను మంత్రి సీతక్క ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సాయిరమ్య, రాథోడ్ , వెంకటేశ్వర్లు, రాగుల శ్రవణ్ కుమార్, మహేశ్వరం సీనియర్ జర్నలిస్టు తడక నర్సింహా తదితరులు పాల్గొన్నారు.










## సావిత్రిభాయ్ పూలే ఆశయాల కోసం కృషి చేయాలి

### కడ్తాల్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేష్

**కడ్తాల్, రంగారెడ్డి, జనవరి 03, (ప్రజా కలం):**
సావిత్రిభాయ్ పూలే ఆశయాల కోసం కృషి చేయాలని కడ్తాల్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేష్ అన్నారు. కడ్తాల్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో భారతదేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాల రూపకర్త, బ్రిటిష్ పాలనలో భారతదేశంలో మహిళల హక్కుల అభివృద్ధి ముఖ్యపాత్ర పోషించిన సావిత్రిభాయ్ పూలే 193 వ జయంతి సందర్భంగా కడ్తాల్ మండల్ కేంద్రంలో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో కలిసి సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి సావిత్రిభాయ్ పూలే గారి ఆశయాలను కొనసాగించాలని కోరుతూ నివాళులు అర్పించడం జరిగింది.అలాగే ఉపాధ్యాయ బృందానికి శాలువులతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్మి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రావిచెడ్ ఎంపీటీసీ గోపాల్, ప్రభుత్వ పాఠశాల బాలికల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, అధ్యాపక బృందం, వార్డ్ మెంబర్స్ గణేష్ గౌడ్,అశోక్, రామ చంద్రయ్య, కడ్తాల్ సీనియర్ నాయకులు చందోజి,భాస్కర్ రెడ్డి,జహంగీర్ అలీ,యాట నర్సింహా, క్యామ రాజేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి, రంగారెడ్డి జనవరి 03 (ప్రజా కలం) :**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి విప్లవకారినిగా, మహాత్మా జ్యోతిరావు పూలేకి ఆదర్శమైన అర్ధాంగిగా, కష్టాలు, అవమానాలకు,భయపడకుండా సత్యశోదక సమాజాన్ని స్థాపించి మహిళా అభ్యున్నతి కోసం తన జీవితాంతం పాటుపడిన ఈ దేశానికి అక్షరాన్ని అందించి సమత మమతల్ని పంచిన చదువుల తల్లి సావిత్రి బాయి మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం రాష్ట్రస్థాయి కో కో పోటీలో గెలుపొందిన విద్యార్థిని స్పందన కు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మూజీబూర్ రహేమాన్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు




వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, రచయిత్రిగా,భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా,ఈ దేశ మహిళలకు అక్షరాలు నేర్పించిన చదువుల తల్లిగా,సామాజిక పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఆమె జీవిత చరిత్ర విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. సావిత్రిబాయి పూలే 193 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రాజాక్,శేఖర్,లీల ఉపాధ్యాయులు వెంకట రమణ రెడ్డి, పరమేష్, ప్రవీణ్, చిట్టమ్మ,కల్పన,పెర్సీస్,పద్మ,రిపోటర్లు శేఖర్, విజయ్, నాయకులు శ్రీశైలం,సాయి, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామస్థాయి నుండి ప్రతిభ కలిగిన

# క్రీడాకారులు పుట్టుకొస్తారు..

### కడ్తాల్ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

**కడ్తాల్, రంగారెడ్డి, జనవరి 03, (ప్రజా కలం):**
కడ్తాల్ మండలం సరికొండ బోయిన్ గుట్ట తాండా గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటు బోయిన్గుట్ట క్రికెట్ ప్రీమియం లీగ్ ను కడ్తాల్ మండల జడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ అమనగల్లు, కడ్తాల్ ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ ప్రారంభించారు.మండల పరిధిలోని బోయిన గుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలో బోయిని గుట్ట క్రికెట్ ప్రీమియం లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జడ్పిటిసి దశరథ్ నాయక్ అదే విధంగా క్రీడాకారులను ఉద్దేశించి క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అదే విధంగా గ్రామీణ స్థాయి నుండి మంచి క్రీడాకారులు ప్రతిభను కనబరుస్తారని మరియు క్రీడాకారులు వారిలోని



ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయిలలో వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పేరు తెచ్చుకోవాలని అదేవిధంగా ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తేవాలని మాట్లాడడం జరిగింది.అనంతరం క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలికోట భారతమ్మ నరసింహ గౌడ్, మార్కెట్



కమిటీ డైరెక్టర్ లాయాక్ ఆలీ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు అంజి నాయక్, సొంల ,కిషన్,శ్రీను, బాలాజీ,విజయ్, మరియు వివిధ గ్రామాల క్రికెట్ క్రీడాకారులు అభిమానులు, గ్రామ ప్రజలు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 10 రోజులకో టెస్టు మ్యాచ్..

## టీమిండియాకు అత్యంత కీలకం



టీమిండియా 'ప్రపంచ చాంపియన్' గా నిలిచి 12 ఏళ్లు దాటిపోయింది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో ఓడారు.. టి20 ప్రపంచ కప్ లలోనూ నిరాశపరిచారు.. స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచ కప్ ఫైనల్ చేరినా కప్ అందుకోలేకపోయారు. మరో టి20 ప్రపంచ కప్ ఆరు నెలల్లో జరగనుంది. ఆటగాళ్ల గాయాల కారణంగా అందులో గెలుపోటములు చెప్పలేం.. మరోవైపు మూడో టెస్ట చాంపియన్ షిప్ తన్నుకొస్తోంది. దీనిలో ఫైనల్ కు చేరాలంటే అత్యంత కీలక సమయం ముందుంది. అందుకే అంత ప్రత్యేకం సఫారీ ఖాన్సార్ లో ఎదురీత టీమిండియా ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. రెండు మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్ మంగళవారం ప్రారంభమైంది. పరిస్థితులు చూస్తుంటే ఈ టెస్టులో ఎదురీత తప్పదు. తొలి రోజు వర్షం కారణంగా ఆట నిలిపివేసే సమయానికి 208 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఎదురీదుతోంది. గెలుపు సంగతి పక్కనపెడితే.. మిగతా నాలుగు రోజులు పుంజుకుంటే కనీసం డ్రా అయినా చేయగలుగుతుంది. మరో టెస్ట జనవరి 3 నుంచి మొదలుకానుంది. సఫారీ గడ్డపై మూడు దశాబ్దాలుగా టెస్టులు ఆడుతున్న టీమిండియా ఒక్కసారీ సిరీస్ గెలవలేదు. మరి ఈసారైనా సాధిస్తుందా? అంటే చెప్పలేం. అయితే, టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ చేరాలంటే ఇక్కడ గెలవడం చాలా కీలకం. ఎందుకంటే.. స్వదేశంలో టెస్ట విజయం సాధించినా వచ్చే పాయింట్లు తక్కువ. అదే విదేశాల్లో సిరీస్ చేజిక్కించుకుంటే డబుల్ పాయింట్లు బాగా వస్తాయి. ఫైనల్ చేరడంలో ఇవే ముఖ్యం. విరాట్ పేరున మరో రికార్డ్! 77 రోజుల్లో 7 టెస్టులు.. 2025 మార్చి నాటికి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు చాంపియన్ షిప్ ఫైనల్ చేరతాయి. కాగా, ఈ క్రమంలో టీమిండియాకు వచ్చే 77 రోజులు కీలకం. ఈ వ్యవధిలో రోహిత్ శర్మ సేన మొత్తం 7 టెస్టులు (దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట సహా) ఆడనుంది. సఫారీలతో రెండు టెస్టుల సిరీస్ ముగియగానే.. ఇంగ్లాండ్ తో ఐదు టెస్టులు ఆడాల్సి ఉంటుంది. ఇందులో జనవరి 25న తొలి మ్యాచ్ మొదలవుతుంది. చివరిది మార్చి 7న ప్రారంభం అవుతుంది.

దోషిగా తేల్చిన కోర్ట టెస్టులు కాదు.. సిరీస్ నెగ్గాలి.. దక్షిణాఫ్రికాపై టెస్టు సిరీస్ ను సమం చేసుకున్నా ఫర్వాలేదు. కానీ, ఓడిపోకూడదు. సిరీస్ ను 2–0తో లేదా 1–0తో గెలిస్తే బోనస్సే. అప్పుడు పాయింట్లు పెరుగుతాయి. ఇక ఇంగ్లాండ్ తో సిరీస్ స్వదేశంలోనే జరగనుంది. అంటే మనకు విజయావకాశాలు ఉంటాయనుకోవచ్చు. కానీ, ఇంగ్లాండ్ ను తక్కువ అంచనా వేయకూడదు. అసలే టెస్టులను వన్డేల తరహాలో ఆడుతూ ఒక్క రోజులో 400 పైగా కొట్టేస్తోంది. 9వ నంబరు,10వ నంబరు వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లున్న జట్టు అది.

వన్డే ప్రపంచ కప్ ఘోర వైఫల్యాన్ని సరిచేయడానికి వచ్చే టెస్టు సిరీస్ వారికి మంచి అవకాశం. ఈ నేపథ్యంలో ఇంగ్లిష్ జట్టు పట్టుదలగా ఉంటుందనడంలో సందేహం లేదు. కాబట్టి.. టీమిండియాను "ప్రపంచ చాంపియన్" గా చూడాలంటే రానున్న 77 రోజులు అత్యంత కీలకం.



# బ్యాగీ గ్రీన్ టోపీ..

## అందుకే అంత ప్రత్యేకం అంతేకాదు..

క్రికెట్ చాలా దేశాలు ఆడతాయి.. ఇంకా చాలా దేశాలు ఇప్పుడిప్పుడే అంతర్జాతీయంగా ఎదుగుతున్నాయి.. కానీ, ఆ ఒక్క దేశం మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే.. ఫుట్ బాల్ లో బ్రెజిల్ లా.. ఒలింపిక్స్ లో అమెరికాలా.. బ్యాడ్మింటన్ లో ఇండోనేసియాలా.. క్రికెట్ లో ఆ దేశానిదే ఆధిపత్యం. అంతేకాదు.. ఏ ఆ జట్టును ఓడించిన జట్టుకు దేశాలకు అతీతంగా ప్రజలు అభిమానులవుతారు. అలాంటి దేశ జట్టు ఆటగాడికి అరంగేట్రం సమయంలో ఇచ్చే 'బ్యాగీ గ్రీన్ టోపీ' అత్యంత ప్రత్యేకం. అసలు అలాంటి క్షణం కోసమే వేలమంది క్రికెటర్లు ఎదురుచూస్తారనడంలో సందేహమే లేదు. విరాట్ పేరున మరో రికార్డ్! ఆ టోపీతోనే కాదు.. మన దేశంతోనూ ఆస్ట్రేలియా విధ్వంసక ఓపెనర్ డేవిడ్ వార్నర్ మరికొద్ది రోజుల్లో అంతర్జాతీయ టెస్టు, వన్డే క్రికెట్ కు వీడ్కోలు పలకనున్నాడు. బుధవారం నుంచి సొంత మైదానం సిడ్నీ వేదికగా పాకిస్థాన్ తో ఆడే మూడో టెస్టు అతడికి చివరిది కానుంది. అంటే ఆస్ట్రేలియా తరఫున సంప్రదాయ క్రికెట్ లో మరిక వార్నర్ కనిపించడు. వన్డేల్లో కొనసాగుతాడని భావించినా దానికీ వీడ్కోలు చెప్పేశాడు. ఈ నేపథ్యంలో చివరిసారిగా ఆస్ట్రేలియా టెస్టు క్యాప్ (బ్యాగీ గ్రీన్ క్యాప్)ను ధరించి చివరిసారిగా టెస్టు ఆడాలని భావోద్వేగంతో ఎదురుచూస్తున్న అతడికి అనూహ్య పరిస్థితి ఎదురైంది. డేవిడ్ వార్నర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ద్వారా భారతీయులందరికీ చాలా దగ్గరైన సంగతి తెలిసిందే. దోషిగా తేల్చిన కోర్టు దయచేసి నా టోపీ తిరిగివ్వండి ఆస్ట్రేలియన్ క్రికెటర్ల జీవితంలో భాగమై ఉంటుంది బ్యాగీ గ్రీన్ టోపీ. సాధారణ ఆటగాళ్లకు దక్కని గౌరవంగా దీనిని వారు భావిస్తుంటారు. అలాంటి టోపీని మెల్‌బోర్న్ నుంచి సిడ్నీ వచ్చే క్రమంలో పోగొట్టుకున్నాడు వార్నర్. లగేజ్ నుంచి తన బ్యాక్ ప్యాక్ ను ఎవరో తీసుకున్నారని.. అందులో తన పిల్లల వస్తువులు ఉన్నాయని అన్నిటికంటే ముఖ్యంగా బ్యాగీ గ్రీన్ క్యాప్ కూడా ఉందని చెప్పుకొచ్చాడు. సెంటిమెంట్ గా భావించే ఆ బ్యాగీ గ్రీన్ టోపీని ధరించి చివరి మ్యాచ్ ఆడాలనుకుంటున్నట్లు చెప్పాడు. కావాలని ఎవరైనా బ్యాక్ ప్యాక్ తీసుకుంటే వారికి మరోటి ఇస్తానని తమను ఇబ్బందిపెట్టొద్దని కోరాడు. ఎయిర్ పోర్ట్, హోటల్ సిబ్బందిని అడిగినా.. సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలించినా బ్యాక్ ప్యాక్ జాడ దొరకలేదని తెలిపాడు. దయచేసి నా బ్యాగీ గ్రీన్ క్యాప్ తిరిగి ఇస్తే ఎంతో ఆనందిస్తానని వార్నర్ విజ్ఞప్తి చేశాడు.

## కొత్త లిస్ట్ లోకి

# కింగ్ ఎంట్రీ

## విరాట్ పేరున మరో రికార్డ్!



టీం ఇండియా పరుగుల రారాజు, కింగ్ కోహ్లీ ఫుల్ ఫాం లో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల ముగిసిన వరల్డ్ కప్ లో 11 మ్యాచులు ఆడిన కోహ్లీ 95.62 యావరేజ్ తో 765 పరుగులు సాధించి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇదే సమయంలో అత్యధిక సెంచరీల సచిన్ 49ని దాటి 50 సెంచరీలు సాధించి సరికొత్త రికార్డ్ సృష్టించాడు. ఈ సమయంలో టెస్టుల్లో మరో మెట్టు పైకెదిగాడు కోహ్లీ. అవును... సెంచూరియన్ లోని సూపర్ స్పోర్ట్ మైదానంలో సఫారీలతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్ లో విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన చేశాడు. ఇందులో భాగంగా తన తొలి ఇన్నింగ్స్ లో 38 పరుగులు చేసిన కోహ్లీ.. రెండో ఇన్నింగ్స్ లో 76 పరుగులు చేశాడు. ఈ 114 పరుగులతో భారత్ తరపున టెస్టు క్రికెట్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్స్ జాబితాలో కోహ్లీ టాప్ 4 లో స్థానం సంపాదించుకున్నాడు! అందుకే అంత ప్రత్యేకం భారత్ తరుపున టెస్ట్ క్రికెట్ లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండుల్కర్ ఉన్న సంగతి తెలిసిందే. సచిన్ 329 ఇన్నింగ్స్ ల్లో మొత్తం 15,921 పరుగులు చేశాడు. దీంతో టెస్టు క్రికెట్ లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు. ఇక సచిన్ తర్వాత స్థానంలో మిస్టర్ డిపెండబుల్, ది వాల్ రాహుల్ ద్రావిడ్ ఉన్నారు. ప్రస్తుతం టీం ఇండియా కోచ్ గా ఉన్న రాహుల్ ద్రావిడ్... 284 టెస్టు ఇన్నింగ్స్ లు ఆడి 13,265 పరుగులు చేసి 2వ ర్యాంక్ లో ఉన్నాడు. ఇక మూడోస్థానంలో సునీల్ గవాస్కర్ కొనసాగుతున్నారు. గవాస్కర్ 214 టెస్టు ఇన్నింగ్స్ లలో మొత్తం 10,122 పరుగులు చేశాడు. ఇక మొన్నటివరకూ నాలుగోస్థానంలో ఉన్న వీవీఎస్ లక్ష్మణ్ ను వెనక్కి నెట్టిన కోహ్లీ నాలుగో స్థానంలో తనకు చోటు దక్కించుకున్నాడు. దోషిగా తేల్చిన కోర్టు 225 టెస్ట్ ఇన్నింగ్స్ ఆడిన వెరీ వెరీ స్పెషల్ లక్ష్మణ్... మొత్తం 8781 పరుగులు సాధించారు. దీంతో ప్రస్తుతం ఈ జాబితాలో ఐదో స్థానంలో కొనసాగుతున్నారు. ఇక తాజాగా నాలుగో స్థానానికి ఎంట్రీ ఇచ్చిన కోహ్లీ... 189 ఇన్నింగ్స్ ల్లో మొత్తం 8,790 పరుగులు చేశాడు. ఇలా టీం ఇండియా తరుపున అత్యధిక పరుగులు చేసిన జాబితా ఉంటే... టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ప్రపంచ వ్యాప్తంగా బ్యాటర్స్ లిస్ట్ ఒక సారి చూద్దాం. ఇందులో కూడా 15921 పరుగులతో సచిన్ టాప్ ప్లేస్ లో కొనసాగుతుండగా... రెండో స్థానంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఉన్నాడు. పాంటింగ్ 287 ఇన్నింగ్స్ ల్లో 13,378 పరుగులు చేశాడు. ఇక 13289 పరుగులతో దక్షిణాఫ్రికా బ్యాటర్ కలీస్, 13288 పరుగులతో ది వాల్ ద్రావిడ్, 12472 పరుగులతో ఇంగ్లాండ్ బ్యాటర్ అలిస్టర్ కుక్ లు వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు.

# మైనర్ రేప్ చేసిన ఐపీఎల్ క్రికెటర్..

మైనర్ పై రేప్ చేసినట్లుగా ఐపీఎల్ క్రికెటర్.. నేపాల్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ గా సుపరిచితుడు సందీప్ లామిచ్చెన్ ను దోషిగా తేలుస్తూ కోర్టు స్పష్టం చేసింది. ఖాట్మండు జిల్లా కోర్టు వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఇంతకాలం ఆరోపణలతో కొంతకాలం జైల్లో ఉన్న ఇతడి పాపం పండింది. గత ఏడాది ఆగస్టులో ఖాట్మండులోని ఒక హోటల్ గదిలో సందీప్ తనపై రేప్ చేసినట్లుగా ఒక మైనర్ బాలిక కోర్టును ఆశ్రయించటం తెలిసిందే. ఈ కేసులో సందీప్ ను అరెస్టు చేసిన పోలీసులు కొంతకాలం జైల్లో ఉంటారు. తాజాగా ఆ కేసు విచారణను ఖట్మాండు కోర్టు ముగిస్తూ.. అతడ్ని దోషిగా నిర్ధారించింది. తదుపరి విచారణలో అతడికి శిక్షను ఖరారు చేస్తూ తీర్పును ఇవ్వనుంది. 23 ఏళ్ల ఈ నేపాలీ క్రికెటర్ ఐపీఎల్ లో ఆడిన తొలి నేపాలీ క్రికెటర్ గా రికార్డు క్రియేట్ చేశాడు. కరీబియన్ ప్రీమియర్ లీగులతో పాటు వేర్వేరు ఫ్రాంఛైజీలకు ప్రాతినిధ్యం వహించిన ట్రాక్ రికార్డు ఉంది. అంతేకాదు.. నేపాల్ క్రికెటర్ గా సందీప్ కు మంచి పేరుంది. గ్రౌండ్ లో చక్కటి ఆటను ప్రదర్శిస్తే సరిపోదు కదా? బయట కూడా అత్యున్నత వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలి కదా? అందుకు భిన్నంగా ఇలాంటి దారుణ నేరాలు చేస్తే.. బయటకు రాకుండా ఉండదు కదా? అతడు చేసిన పాపిష్టపు పనికి అతని పాపం పండింది.



# నిషేధం అంచున ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజ జట్టు..?

ప్రపంచంలో ఎన్ని జట్లయినా ఫుట్ బాల్ ఆడొచ్చు.. కానీ ఆ జట్టు మైదానంలో ఉంటే.. ఆ కళే వేరు.. వారు పాస్ లు ఇచ్చుకునే విధానం.. సమన్వయంతో కదిలే తీరు.. గోల్స్ చేసే పద్ధతి.. గెలుపు అనంతరం సంబరాలు.. అన్నిటికి మించి పసుపు రంగు జెర్సీల్లో వారు కదులుతుంటేనే అదో పండుగ... కానీ, అలాంటి జట్టు వచ్చే ప్రపంచ కప్ లో కనిపించకపోవచ్చు.. అభిమానులను అలరింకచక పోవచ్చు.. ఇది వంద శాతం జరుగుతుందని చెప్పలేం కానీ.. పరిస్థితులు అలాగే ఉన్నాయి.. మహా స్ట్రిక్టు ఫట్ బాల్ అసోసేయషన్

ఒలింపిక్ అసోసియేషన్.. అంతర్జాతీయ క్రికెట మండలి.. ఇలా ఏ క్రీడ తీసుకున్నా.. వాటి సంఘాలు నిబంధనల విషయంలో చాలా కఠినంగా ఉంటాయనే సంగతి తెలిసిందే. టీవల ప్రపంచ కప్ పరాజయం అనంతరం శ్రీలంక బోర్డు విషయంలో ఆ దేశ ప్రభుత్వం ప్రవర్తించిన తీరును అంతర్జాతీయ క్రికెట్ మండలి తీవ్రంగా తప్పుబడుతూ లంక టీమ్ పై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అయితే, వీటికి మించి స్ట్రిక్టుగా వ్యవహరిస్తుంది అంతర్జాతీయ ఫుట్ బాల్ సంఘం (ఫిఫా). ఏదైనా దేశ ఫుట్ బాల్ సంఘం వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఎక్కువైతే ఏమాత్రం సహించదు. ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రపంచ మాజీ చాంపియన్ బ్రెజిల్ పై చర్యలు తీసుకోనున్నట్లు కనిపిస్తోంది.

అత్యంత ఆదరణ.

ఫుట్ బాల్ ప్రపంచ విజేతగా ఒక్కసారి నిలవడమే కష్టం. క్రిస్టియానో రొనాల్డో వంటి సూపర్ స్టతార్ ఉన్నప్పటికీ పోర్చుగల్ రెండు దశాబ్దాలుగా చాంపియన్ కాలేకపోతోంది. కానీ, బ్రెజిల్ మరే జట్టుకూ సాధ్యం కానట్లుగా ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ గా నిలిచింది. అర్జెంటీనా, జర్మనీ సహా మరే జట్టు కూడా దీనికి దగ్గరగా లేవనేది నిజం. అలాంటి బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టు నిషేధం ముప్పు అంచున నిలిచింది. బ్రెజిల్ ఫుట్‌బాల్ వ్యవహారాల్లో బయటి జోక్యాన్ని ప్రశ్నిస్తూ ఫిఫా లేఖ రాసింది. సమాఖ్యలో సంక్షోభాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించుకోకపోతే బ్రెజిల్ జాతీయ జట్లు, క్లబ్ లు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనకుండా నిషేధం విధిస్తామని హెచ్చరించింది.

ఫుట్ బాల్ ఎన్నికల్లో అక్రమాలతో..

నిరుడు జరిగిన బ్రెజిల్ ఫుట్‌బాల్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై కోర్టు కేసులు నమోదయ్యాయి. చివరకు ఈ నెల 7న సమాఖ్య అధ్యక్షుడు ఎడ్నాల్డో రోడ్రిగ్స్‌ను బ్రెజిల్ రాజధాని రియో డిజనీరో కోర్టు తొలగించింది. జనవరి 7 (30 రోజుల్లో) లోగా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అయితే, ఈ తీర్పుపై బ్రెజిల్ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లగా.. కింది కోర్టు తీర్పునే సమర్థించింది. ఆ కారణంగానే బ్రెజిల్‌ను ఫిఫా హెచ్చరించింది. కాగా, సభ్య దేశాల సంఘాల్లో ప్రభుత్వంతో పాటు బయటివారు ఎవరు జోక్యం చేసుకున్నా ఫిఫా సహించదు. ఒకవేళ బ్రెజిల్ సమాఖ్యను సస్పెండ్ చేస్తే.. అయిదుసార్లు విజేత బ్రెజిల్ జట్టు, సంక్షోభానికి తెరపడే వరకు ప్రధాన టోర్నీలకు దూరం కావడం ఖాయం.





## అలాంటి పాత్రలకు ఓకే అంటున్న రెజీనా..!


ఎస్.ఎం.ఎస్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రెజీనా యువ హీరోలకి మంచి జోడీగా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. అయితే టైర్ 2 హీరోల నుంచి స్టార్ హీరోల ఛాన్స్ లు అందుకోవడంలో మాత్రం వెనకబడింది. అందివచ్చిన అవకాశాలను చేస్తూ వచ్చిన అమ్మడు కెరీర్ లో వేగం కొనసాగించలేకపోయింది. తనతో నటించిన ఒక హీరోతో ప్రేమలో పడిందన్న వార్త కూడా ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసింది. తెలుగు, తమిళ భాషల్లో హీరోయిన్ గా పర్వాలేదు అనిపించుకున్న రెజీనా ఈమధ్య ఎందుకో అవకాశాలు లేక ఖాళీగా ఉంది. ఏమేమి వస్తున్నాయంటే వచ్చిన అరకొర అవకాశాలను చేస్తూ వస్తున్న అవి కెరీర్ కు ఏమాత్రం ఉపయోగపడట్లేదు. ఒకప్పుడు హీరోయిన్ గా చేసిన అమ్మడు ఇప్పుడు ఎలాంటి పాత్ర అయినా ఓకే అనేస్తుంది. చిన్న చిన్న పాత్రలు కెరీర్ కు ఏమాత్రం ఉపయోగం లేకపోయినా ఏదో సినిమాలు చేస్తున్నాం అంటే చేస్తున్నాం అన్నట్టుగా చేస్తుంది. లేటెస్ట్ గా రెజీనా మరో సర్ ప్రైజింగ్ రోల్ కి ఓకే చెప్పినట్టు తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ హీరోగా నటిస్తున్న విడమయూర్చి సినిమాలో రెజీనా నటిస్తుంది. ఈ సినిమాలో విలన్ గా అర్జున్ నటిస్తుండగా అతని భార్య పాత్రలో రెజీనా నటిస్తుందని తెలుస్తుంది. ఫైనల్ గా హీరో పక్కన హీరోయిన్ గా కాదు విలన్ భార్య పాత్రలు చేస్తుంది రెజీనా. కెరీర్ స్వింగ్ లో ఉన్నప్పుడే చేస్తున్న సినిమాలు ఎంచుకుంటున్న కథల మీద పూర్తి ఫోకస్ ఉంచాలి లేదంటే కెరీర్ రిస్క్ లో పడుతుంది. రెజీనా కూడా అప్పటికప్పుడు సినిమాలు వస్తున్నాయి చేస్తున్నా అన్నట్టు ఆలోచించకుండి ముందుచూపుతో ఆలోచిస్తే కాస్త జాగ్రత్త వహించేది. ఏది ఏమైనా ఇచ్చిన చిన్న పాత్రతో అయినా మెప్పించాలని చూస్తుంది రెజీనా. ఈమధ్య ఓటీటీలో కూడా అమ్మడు సందడి చేస్తుంది. సినిమాలు కాకపోతే వెబ్ సీరీస్ లు ఇలా ఏదో ఒక విధంగా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయాలని చూస్తుంది. ఇప్పటికైనా సరే తన టాలెంట్ కి తగిన పాత్ర వస్తే తప్పకుండా సత్తా చాటాలని చూస్తుంది రెజీనా. కొద్దిగా క్రేజ్ తగ్గిన హీరోయిన్స్ అంతా కూడా ఓటీటీలో వరుస అవకాశాలు అందుకుంటున్నారు. వారితో రెజీనా కూడా డిజిటల్ రంగంలో దూసుకెళ్లాలని చూస్తుంది. సినిమాలు వెబ్ సీరీస్ లు ఇలా వేటికైనా రెడీ అంటున్న రెజీనాను దర్శక నిర్మాతలు కాస్త ఎంకరేజ్ చేస్తే బెటర్ అని అంటున్నారు ఆమె ఫ్యాన్స్.

## శ్రీలీల.. ఈ సడన్ బ్రేక్ ఎన్ని రోజులో?



పెళ్లి సందడి సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ అయిపోయింది కన్నడ బ్యూటీ శ్రీలీల. ఆ సినిమా డిజాస్టర్ అయినప్పటికీ.. ఈ అమ్మడు అందానికి యమా క్రేజ్ వచ్చింది. టాలీవుడ్ లో వరుసపెట్టి ఆఫర్లు వచ్చాయి. కుర్రహీరోలతో పాటు రవితేజ లాంటి స్టార్ హీరో కూడా ఆమెకు అవకాశం ఇచ్చారు. 2022లో ధమాకాతో తనకెరీర్లో తొలి హిట్ అందుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత వరుస ఆఫర్లు దక్కించుకుని మోస్ట్ బిజీయెస్ట్ హీరోయిన్గా మారింది. 2023 అంతా శ్రీలీల చేతి నిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపింది. భగవంత్ కేసరి, స్కంద, ఎక్స్ట్రాడనరీ మ్యాన్, గుంటూరు కారం, ఆదికేశవ, ఉస్తాద్ భగత్ సింగ్ ఇలా వరుసపెట్టి ఆఫర్లను అందుకుని సందడి చేసింది. ఓ వైపు చదువుకుంటూ.. మరోవైపు షూటింగ్ కంప్లీట్ చేసింది. అయితే ఇలా వరుస సినిమాలతో టాప్ ఫామ్లో ఉంటుందనుకున్న శ్రీలీలకు 2023లో వరుసపెట్టి దెబ్బలు తగిలాయి. భగవంత్ కేసరి సూపర్ హిట్ అయినప్పటికీ.. అందులో ఆమెకు పెర్ఫార్మన్స్ పరంగా పేరొచ్చింది. కానీ బాలయ్యతో పాటు స్టోరీ హైలైట్స్ వల్ల ఈ చిన్నదానికి ఆశించిన స్థాయిలో అభినందనలు రాలేదు. అంతకంటే ముందు విడుదలైన స్కంద మూవీ మిశ్రమ ఫలితాలను అందుకుంది. అక్కడ కూడా రామ్కు ఉన్న క్రేజ్ ఈ అమ్మడికి రాలేదు. ఇటీవలే వచ్చిన ఆదికేశవ కూడా రోటీన్ కథాంశంతో హిట్ అందుకోలేకపోయింది. దీంతో శ్రీలీలకు అంత స్కోప్ దక్కలేదు. అయితే మహేశ్ గుంటూరు కారం, పవన్ ఉస్తాద్ సినిమాలపైనే ఆమె ఆశలన్నీ ఉన్నాయి. ఈ సినిమాలతో అయినా ఆమెకు భారీ విజయాలు దక్కాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## ఇతర హీరోయిన్స్ ఇలాంటి వ్యాఖ్యలు చేయగలరా..?



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా మనుగడ సాగించాలి అంటే వచ్చిన ప్రతి ఒక్క ఛాన్స్ ను స్వీకరించాల్సిందే. అప్పుడప్పుడు అద్భుతమైన పాత్రలు వస్తాయి, ఎక్కువ సార్లు ప్రాముఖ్యత లేని పాత్రలు వస్తాయి. అయినా కూడా కెరీర్ లో ముందుకు సాగాలి అంటే ప్రాముఖ్యత లేని ఆఫర్లను కమిట్ అవ్వాల్సిందే. మెజార్టీ హీరోయిన్స్ నాకు ఆ పాత్రే కావాలి, ఈ కథే కావాలి అని వెయిట్ చేయడం లేదు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని చూస్తున్నారు. కానీ అతి కొద్ది మంది మాత్రం ఎంపిక చేసుకుని మరీ సినిమాలు చేస్తూ ఉంటారు. అందులో నేను ఉంటాను అంటోంది సైంధవ్ హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్. ఈ గొడవేంటి బాబు జెర్సీ సినిమాతో హీరోయిన్ గా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న ఈ అమ్మడు తెలుగు లో ఆ తర్వాత ఎక్కువ సినిమాలు చేయలేదు. చేసిన కొన్ని సినిమాలు కూడా కమర్షియల్ హీరోయిన్ తరహా పాత్రలు కాదు. తాజాగా సైంధవ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. సైంధవ్ సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియా ముందుకు వచ్చిన ఈ అమ్మడు చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సినిమాలు ఎక్కువ కమిట్ అవ్వక పోవడంకు కారణం ఏంటి అంటూ ప్రశ్నించిన సమయంలో ఆమె నుంచి అనూహ్య సమాధానం వచ్చింది. జెర్సీ తర్వాత నా వద్దకు చాలా సినిమా ఆఫర్లు వచ్చాయి. కానీ నేను జెర్సీ పాత్రను మించి లేదా ఆ స్థాయి పాత్రలను చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను. వరుసగా సినిమాలు చేయాలని నేను అనుకోలేదు. మంచి పాత్రలు మాత్రమే చేయాలని నేను అనుకుంటున్నాను. నాకు పని కావాలంటే తెలుగు లోనే కాకుండా ఇతర భాషల్లో కూడా సినిమా ఛాన్స్ లు వస్తాయి. కానీ ఏది పడితే అది చేయాలని నేను అనుకోవడం లేదు. మంచి పాత్రలు మంచి సినిమాలు చేయడం ద్వారా మాత్రమే ప్రేక్షకుల ముందుకు రావాలని నేను భావిస్తున్నాను. అందుకే తెలుగు లో ఎక్కువ సినిమాలు కమిట్ అవ్వలేదు అంది. ఇలాంటి వ్యాఖ్యలు, ఇలాంటి పట్టుదల ఇతర హీరోయిన్స్ లో మనం చూడగలమా అంటూ కొందరు నెటిజన్లు సోషల్ మీడియా ద్వారా కామెంట్స్ చేస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



## గోల్డెన్ లెగ్ అంటే ఇలా చేస్తుందేంటి..!

భీమ్లా నాయక్, బింబిసార, సార్, విరూపాక్ష ఇలా తెలుగు లో చేసిన సినిమాలన్నీ కూడా సంయుక్త మీనన్ కి మంచి విజయాలను తెచ్చి పెట్టాయి. దాంతో సంయుక్త మీనన్ ను మీడియా వర్గాల వారు మరియు ప్రేక్షకులు సోషల్ మీడియా ద్వారా గోల్డెన్ లెగ్ బ్యూటీ అంటూ ఆకాశానికి ఎత్తిన విషయం తెల్సిందే. గోల్డెన్ లెగ్ అంటూ పేరు దక్కించుకోవడంతో ఈమెకు వరుసగా ఆఫర్లు లభించాయి. కానీ ఈ మధ్య కాలంలో తెలుగు లోనే కాకుండా ఇతర సినిమాల్లో కూడా ఈ అమ్మడు నటించేందుకు ఓకే చెప్పడం లేదు. తాజాగా ఈమె నటించిన నందమూరి కళ్యాణ్ రామ్ 'డెవిల్' సినిమా కూడా విడుదల అయ్యి పాజిటివ్ టాక్ ను దక్కించుకుంది. ఈ గొడవేంటి బాబు డెవిల్ విజయంతో మరోసారి సంయుక్త మీనన్ కి ఆఫర్లు వరుసగా వస్తున్నాయట. అయినా కూడా ఆమె నుంచి స్పందన లేకపోవడంతో నెటిజన్స్ మరియు సినీ వర్గాల వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో సంయుక్తం మీనన్ పెళ్లి పుకార్లు పెద్ద ఎత్తున వస్తున్నాయి. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కొన్నాళ్లకే సంయుక్త ప్రేమలో పడింది. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ పెళ్లికి సిద్ధం అవుతుందని, అందుకే సినిమాలకు కమిట్ అవ్వడం లేదు అనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే కమిట్ అయ్యి ఉన్న సినిమాలను పూర్తి చేసి ఈ 2024 లో పెళ్లి పీటలు ఎక్కాలని సంయుక్త ఆశ పడుతున్నట్లు సమాచారం అందుతోంది. సాధారణంగా హీరోయిన్స్ కి గోల్డెన్ లెగ్ అంటూ పేరు రావడం జరగదు. అలాంటిది ఈ అమ్మడికి బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో ఆ గౌరవం మరియు గుర్తింపు దక్కినా కూడా ఎందుకు పెళ్లి అంటూ కెరీర్ ను నాశనం చేసుకుంటుంది అంటూ కొందరు సంయుక్తం విషయంలో పెదవి విరుస్తున్నారు. సినిమాలు కమిట్ అవ్వక పోవడం వెనుక ఉద్దేశ్యం ఏంటి అనేది సంయుక్త నోరు విప్పి చెప్పేనా చూడాలి.




## భయపెట్టేందుకు గీతాంజలి మళ్లీ...!

తెలుగమ్మాయి అంజలి హీరోయిన్ గా శ్రీనివాస్ రెడ్డి, రావు రమేష్, సత్యం రాజేష్ కీలక పాత్రల్లో 2014 లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. ఈ కామెడీ థ్రిల్లర్ చిత్రం వచ్చి పదేళ్లు కాబోతున్న నేపథ్యంలో యూనిట్ సభ్యులు సీక్వెల్ ను ప్రకటించారు. కొత్త సంవత్సరం సందర్భంగా అధికారికంగా సీక్వెల్ ను ప్రకటించారు. 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే టైటిల్ తో రాబోతున్న ఈ సీక్వెల్ లో అంజలి హీరోయిన్ గా కంటిన్యూ అవ్వబోతుంది. ఇతర నటీ నటుల విషయంలో త్వరలో యూనిట్ సభ్యులు అధికారికంగా క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. గీతాంజలి పాత్రను తీసుకుని సీక్వెల్ చేస్తున్నారా లేదంటే అప్పటి కథకు కొనసాగింపా అనేది తెలియాల్సి ఉంది. సీక్వెల్ ఫస్ట్ లుక్ లో అంజలి కూచిపూడి డాన్సర్ గా, డాన్స్ భంగిమతో కనిపించింది. ఒక పురాతన భవనంలో అంజలి డాన్స్ చేస్తున్న ఫోటో ను ఫస్ట్ లుక్ గా విడుదల చేయడం ద్వారా ఈసారి గీతాంజలి అంతకు మించి అన్నట్లుగా భయపెట్టేందుకు రెడీ అవుతుంది అన్నట్లుగా గీతాంజలి లుక్ ఉంది. ఈ మధ్య కాలంలో సీక్వెల్స్ కి మంచి స్పందన వస్తోంది. కనుక ఈ సినిమా కూడా తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఈ సినిమా ను 2024 ద్వితీయార్థం లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు.

# ఘనంగా మేడ్చల్ కోర్ట్ ప్రభుత్వ న్యాయవాది కమలాకర్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):
బుధవారం ఉదయం పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 125 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మేడ్చల్ జిల్లా ప్రభుత్వ న్యాయవాది కమలాకర్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ మరిన్ని పదవులు అధిరోహించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. జీవితంలో ఏదో ఒకటి సాధించాలనే పట్టుదల కృషి ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని దానికి నిదర్శనమే కమలాకర్ కృషిని కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, నిజాంపేట్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, దేవేందర్ యాదవ్, తెల్లా వినోద్, అబ్దుల్ ఖాదర్, ఆంజనేయులు, బాబీ, అర్వ సాయి, జగద్గిరిగుట్ట డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా గౌడ్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదానికి వ్యతిరేకంగా నిలిచి స్త్రీలకు విద్యను అందించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే

### :మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు హైమావతి, సత్యవతి




కుత్బుల్లాపూర్ జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):
భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా మక్దుం నగర్ సీపీఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈకార్యక్రమానికి అతిథిగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని మాట్లాడుతూ... నాడు జ్యోతిబాపులే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఆ విద్యను అందరికి అందించాలనే ఆశయంతో మనువాదనికి వ్యతిరేకంగా స్త్రీలకు విద్యను ప్రోత్సహిస్తున్న సందర్భంలో అక్కడి బ్రాహ్మణ మనువాదులు ఆమెపై అనేక రకాలుగా దాడి చేసినప్పటికీ భయపడకుండా దైర్యంగా నిలబడి పోరాడి స్త్రీలకు విద్యను బోధించిన చరిత్ర అని కొనియాడారు. సావిత్రి బాయ్ పూలే నాడు చదువును చెప్పకపోతే, ఇప్పటికి మహిళలు చదువుకు దూరమే అయ్యేవారేమోనని అలాంటి వారి కృషి వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహిళా సమాఖ్య కార్యదర్శి హైమావతి మాట్లాడుతూ...మోడీ అధికారంలోకి వచ్చి భేటి బచావో భేటి పడావో అంటూ నినాదాలు చేస్తున్నారు కానీ నేడు ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన రెజ్లర్లు లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని తొలగించండి అంటే మాట్లాడటం లేదని, మణిపూర్లో మహిళల పై జరిగిన అత్యాచారాలు, ఇలాంటి అనేక ఆరోపణలు వస్తే మాట్లాడటం లేదని ఆరోపించారు. అలాగే మహిళలకు పార్లమెంట్లో రిజర్వేషన్ల పై గత పది సంవత్సరాల నుండి మాట్లాడకుండా ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావుడిగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అది కూడా ఇంకా పది సంవత్సరాలకు చట్టం వస్తుందని చెప్పడం కేవలం ఎన్నికల స్టంట్ అని రానున్న ఎన్నికల్లో మహిళా వ్యతిరేకైనా బీజేపీని ఓడించాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు సత్యవతి, గోవిందమ్మ, చంద్రమ్మ, అనసూయ, మహేశ్వరి, భాగ్యమ్మ, చంద్రకళ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ పారిశ్రామికవాడ పార్క్ స్థలాన్ని కాపాడండి: సీపీఐ

కుత్బుల్లాపూర్ జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):
గాంధీనగర్ పారిశ్రామిక వాడలోని పారిశ్రామిక కార్యాలయం పక్కన గల వాటర్ ట్యాంక్, పార్క్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మేనేజర్ సుధాకర్ ని సమస్యను విన్నవించారు. ఈసందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, మాజీ కౌన్సిలర్ నర్సయ్యలు మాట్లాడుతూ...గాంధీ నగర్ పారిశ్రామిక వాడగా ఏర్పాటు చేసినప్పుడు అప్పటి ప్రభుత్వం కార్మికుల, యాజమాన్యాల సౌకర్యార్థం కోసం పార్క్, వాటర్ ట్యాంక్, పోస్ట్ ఆఫీస్, బ్యాంక్ లకొరకు స్థలం కేటాయించి వాటిని నిర్వహించడం జరిగిందన్నారు. కానీ అధికారుల అలసత్వం, ముందు చూపులేక పోవడంతో నేడు ఆ స్థలాలు ఇతరుల పాలయిందని అధికారులు ఇప్పటికైనా ఉన్న స్థలాలను ఇతరులకు అమ్మకుండా కార్మికుల సౌకర్యార్థం ఉంచాలని కోరారు. అలాగే పరిశ్రమల కోసం నాడు ప్రభుత్వాలు రాయితితో స్థలాలను ఇస్తే నేడు ఆ భూములను కమర్షియల్ కోసం వాడుకోవడం, అక్కడ పనిచేసిన కార్మికులను రోడ్డుపై వెయ్యడం అన్యాయమని అందులో కార్మికులకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఐవై ఎఫ్ అధ్యక్షుడు సంతోష్, సీపీఐ శాఖ కార్యదర్శి యాకుబ్, స్థానిక సీపీఐ నాయకులు చందు, ఇమామ్, బాల్ రెడ్డి, తిరుపతి, అంజి రెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సిగ్నల్ లేక వాహనదారుల ఇక్కట్లు

కుత్బుల్లాపూర్ జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):
ఉషా ముల్లపూడి హాస్పిటల్ చౌరస్తా గాజులరామారం, విలేజ్ చౌరస్తాల్లో ట్రాఫిక్ స్సిగ్నల్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఆఫీస్ టైమింగ్స్ ల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యి ఆఫీస్ కు వెళ్లేటప్పుడు మరియు ఆఫీసుల నుండి ఇంటికి వచ్చేటప్పుడు భారీగా ట్రాఫిక్ జామై నరకాయాతన పడుతున్నామని వాపోయారు. ఇక్కడ గాజులరామారం చౌరస్తా నుండి ఉషా ములపూడి చౌరస్తా వరకు భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. అలాగే ఉషా మూల్లపూడి హాస్పిటల్ చౌరస్తా నుంచి సీఎంఆర్ స్కూల్ వరకు కార్లు బస్సులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయి, రోజు సాయంత్రం 6 గంటల నుంచి 8:30 వరకు ట్రాఫిక్ వల్ల వాహనదారులకు తీవ్రంగా అంతరాయం కలుగుతుంది, ఇప్పటికైనా అధికారులు ఈరెండు చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.






# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే

మల్కాజిగిరి,జనవరి03,(ప్రజా కలం ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా పాలన తదితర అంశాలపైన మైనంపల్లిని రేవంత్ రెడ్డి వివరాలను అడిగి తెలుసుకున్నారు అని ప్రజలకు 6 గ్యారంటీ పథకాలను అందే విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు అన్నారు.

# గౌతమ్ నగర్ డివిజన్ లో నీటి సమస్యల పరిష్కారానికి సహకరించండి

### కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి,జనవరి03,(ప్రజా కలం ప్రతినిధి)
గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని నీటి సమస్యలను మెరుగుపరచడానికి, పరిష్కరించాలని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ జలమండలి జిఎం సునీల్ కుమార్ ను కలిసి కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని



ఇంద్ర నెహ్రూ నగర్ కాలనీలో ఎత్తు ప్రాంతంలో ఉన్న ఇండ్లకు గతంలో మంచినీటి కన్నెక్షలను ఇచ్చారని కానీ నీరు సరఫరా కావడం లేదు అన్నారు. అయినప్పటికీ నీటి బిల్లులు వచ్చాయని వాటిని రద్దు చేసి బుస్టర్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరామని తెలిపారు. డివిజన్ పరిధిలో ఉన్న పవర్ బోర్లకు మరమ్మత్తులకు నిధులను మంజూరు చేయాలని చెప్పామన్నారు. సానుకూలంగా స్పందించిన జిఎం సునీల్ కుమార్ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామన్న హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయికి ఓ చిన్నారి అభివాదం

మోర్తాడ్: (ప్రజాకలం ప్రతినిధి)
జనవరి 03
దేశంలో తొలిసారిగా బాలబాలికలకు పాఠశాలను ప్రారంభించిన విద్యాదేవత సావిత్రిబాయి పూలేకు ఓ బాలిక సహృదయంతో ప్రతి సంవత్సరం అభివాదం తెలుపుతుంది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా గురువారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో ధన్సిక మహారాణి అనే చిన్నారి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి, పుస్తకాలతో అభివాదం తెల్పింది. ఆ ఊరిలో బహుశా ఏకైక పాప అయి ఉండొచ్చని గ్రామ ప్రజల మధ్య చర్చ సాగుతుంది.
అదే గ్రామంలో ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలో కూడా విద్యార్థులందరు అతిఉత్సవంతో జయంతి సంబురాలు జరుపుకున్నారు. అయితే భారత దేశంలో ముఖ్యంగా తెలంగాణలోని చిన్నారులు విద్యార్థులకు సావిత్రిబాయి పూలే ఆరాధ్య దైవంగా మారిందని చెప్పవచ్చు.



# వయస్సుతో సంబంధం లేకుండా విద్యను కొనసాగించడంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎంతో ఉపయోగపడుతుంది: ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ జనవరి 3 (ప్రజాకలం ప్రతినిధి):
పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ సాయి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్వర్యంలో రూపొందించిన నూతన




సంవత్సర డైరీని బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చదువు జీవితంలోని అజ్ఞానాన్ని తొలగిస్తుందని, వయస్సుతో సంబంధం లేకుండా విద్యను కొనసాగించడంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అన్నిటిని దొంగలించొచ్చు విజ్ఞానం దొంగిలించడం చాలా కష్టం అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ సాయి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సంస్థ నిర్వాహకులు బెజగం వేణుగోపాల్, ఉద్యోగులు లత, భార్గవ్, రాజు, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జె ఎన్ టి యూ లో 12 వ స్నాతకోత్సవం

### -ముఖ్య అతిధిలు గా గవర్నర్ తమిళసై సుందర్ రాజన్

### -ఇస్రో చైర్మన్ శ్రీధర్ పనికర్ సోమనాథ్

కూకట్ పల్లి, జనవరి 03, ప్రజా కలం ప్రతినిధి:
హైదరాబాద్ జెఎన్టియూ లో ఈ నెల 5 న యూనివర్సిటీ 12 వ స్నాతకోత్సవం సందర్భంగా క్యాంపస్ లో బుధవారం పౌర సంబంధాల అధికారి డా. ప్రసన్న ఆధ్వర్యంలో జె ఎన్ అడిటో రియం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డా. కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ 11వ స్నాతకోత్సవం నుండి నేటి వరుకు యూనివర్సిటీ లో జరిగిన పలు అభివృద్ధి పనులను వివరించారు. విలేకరులు




అడిగిన ప్రశ్నకు సమాదానంగా 109 వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ ను యూనివర్సిటీ లో నిర్వహించడం కోసం అనుమతి వచ్చిందిని తెలిపారు. జాతీయ సైన్స్ కాంగ్రెస్ ను నిర్వహించడం శ్రమతో కూడుకున్న పని అని, యూనివర్సిటీ లో ఉన్న సౌకర్యాలు మరియు వసతి అన్ని పరిశీలన చేసిన తరువాత అవకాశం ఇచ్చారని తెలిపారు. పలు రంగాల్లో యూనివర్సిటీ ఉన్నత స్థాయి లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డా. మంజూరు హుసేన్, రెక్టర్ డా. గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె విజయ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి వి నర్సింహా రెడ్డి, కాలేజీ డైరెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివి- కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్

మల్కాజిగిరి,జనవరి03,(ప్రజా కలం ప్రతినిధి)
స్త్రీ విద్య కోసం సావిత్రిబాయి పూలే సమాజంలో చేసిన సేవలు మరువలేనివి అని గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం గౌతమ్ నగర్ చౌరస్తాలోని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ మార్పు కోసం స్త్రీ విద్య కోసం సావిత్రిబాయి పూలే దంపతులు చేసిన సేవలు వెలకట్టలేనివని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాము యాదవ్ తో పాటు నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి త్యాగం వృధా కాలేదు

### :బీసీల ఐక్యవేదిక ప్రతినిధి కుమ్మరి రాజు

మల్కాజిగిరి,జనవరి03,(ప్రజా కలం ప్రతినిధి)
బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మొట్టమొదటి పంతులమ్మ సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీల ఐక్యవేదిక ప్రతినిధి కుమ్మరి రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల స్త్రీల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మొట్టమొదటిగా మధ్యాహ్నం భోజన పథకం ప్రవేశపెట్టిన ఘనత సావిత్రిబాయి పూలకే దక్కుతుందని,మహిళల కోసం మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీల ఐక్యవేదిక ప్రతినిధులు ఉదారి సత్యనారాయణ యాదవ్,కొలుమూల లక్ష్మణరావు,ఎన్వి రమణ, శ్రీనివాస్ చారి,అరుణ్ సింగ్,వెల్డింగ్ సత్యనారాయణ కురుమ,వెంకటేష్,శంకర్,బైరు అనిల్ తో పాటు బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com